PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 4-6-1973 Regd.H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 60 సంచిక 62 6 పుటలు వెల 16 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

సాధన భాస్కర్ లవణ్
అన్నివిధములైన ఉదరవ్యాధులకు
సాధన ఔషధాలయ - ఢాకా
లాహిరీ, కింగ్ బాక్ లిమిటెడ్, హైదరాబాద్. (ఏ.పి.)

హైదరాబాదు పాల ప్రాజెక్టుకు సప్లయిలు 85 శాతం తగ్గుదల

కేంద్రం నుంచి 350 టన్నుల పాలపొడి సరఫరా

కొందరు పాల ఉత్పత్తిదారులపై చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 3:

హైదరాబాదు ప్రాంతంలో పాల ఉత్పత్తిదారులు ముఖ్యంగా పెద్ద ఉత్పత్తిదారుల సహాయ నిరాకరణ ధోరణివల్ల హైదరాబాదు పాల ప్రాజెక్టుకు సప్లయిలు 85 శాతం తగ్గిపోవడంతో దానిపనిపిణీ ఏర్పాట్లకు చిక్కులు ఏర్పడ్డాయి.

పాలు పుష్కలంగా వుండేకాలంలో పాడికేంద్రాలకు పాలు సప్లయిచేసేవారు, పాలఉత్పత్తి తగ్గినకాలంలో ప్రయివేటు వర్తకులకు ఎక్కువ ధరలకు పాలను విక్రయిస్తున్నారన్న ఆరోపణ అధికార వర్గాలనుంచి వినవచ్చింది

రైతుల ఈ "అవిధేయతను" ప్రభుత్వం తీవ్రమయిన విషయంగా పరిగణించింది. పాలు పుష్కలంగాలభించగల రామప్ప తరువాతలో పాలు సేకరణ పాలకొరత మూలంగా 85 శాతం పడిపోయిందని, జంటనగరాలలోని వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు పాలపొడిని సరఫరా చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని ఆయన తెలిపారు.

తీవ్రమయిన దుర్భిక్షి పరిస్థితుల వల్ల పశుత్రాసం కొరత వల్ల కొరత కాలంలో పాల ఉత్పత్తిదారులలో కొంత మంది ముఖ్యంగా పెద్ద ఉత్పత్తిదారులు పాలను హైదరాబాద్ పాడి కేంద్రానికి సరఫరా చేయక పోవడంతో పాలసేకరణ బాగా దెబ్బతిన్నదని ఆయనఅన్నారు. పాలు పుష్కలంగా ఉండే కాలంలో పాలనుసరఫరా చేసే రైతులే కొరత కాలం వచ్చేటప్పటికి పాడికేంద్రానికి పాలు సరఫరా చేయకుండా ప్రయివేట్ పాలవర్తకులకు ఎక్కువ ధరలకు పాలను విక్రయిస్తున్నారని ఆయన చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో కొత్తగా పాలసేకరణ కేంద్రాలు తెరవాలని, సాయంకాలంపూట కూడా చిన్న రైతుల నుంచి పాలను సేకరించడానికి మరిన్నిటాంకర్లు ఉపయోగించాలని కూడా ప్రభుత్వం ఆదేశించినట్లు అధికార ప్రతినిధి చెప్పారు. ఉత్పత్తి తగ్గినందువల్ల సాయంకాలంపూట పాలసేకరణనుఇప్పటివరకు నిలిపి వేయడం జరిగింది. సాయంకాలంపూట పాలసేకరణ అవిచ్ఛిన్నంగా కూడిన పని అయినప్పటికీ చిన్న చిన్నపాల ఉత్పత్తిదారులను ప్రోత్సహించడం కోసం సాయంకాలంపూట వారు తీసేపాలు వృధా కాకుండా చూడడంకోసం ఇప్పుడు ఈ ఆదేశాలు జారీ అయినట్లు అధికార ప్రతినిధి అన్నారు. పాలు పుష్కలంగా ఉండే సమయంలో ఈ సప్లయ్ని భర్తీ చేసుకోవచ్చునని భావిస్తున్నారు.

దుర్భిక్షం, తదితరమయిన ఇబ్బందులు వచ్చినప్పటికీ పాలసేకరణ క్రమబద్ధంగా ఉండేటట్లు చేయడానికి పాడివర్తకమ అభివృద్ధి కృషి కావిస్తున్నదని, జంట నగరాల వినియోగదారులు పాలకు ఇబ్బంది పడకుండా చేయడానికి తగు చర్యలు గైకొంటున్నదని ఆయన తెలిపారు. పాలలో కల్తీ కలిపే ఉత్పత్తిదారుల నుంచి ఇకపై పాలు కొనుగోలు చేయకుండా ఉండాలని పాడివర్తకమ అభివృద్ధిశాఖ ఆలోచిస్తున్నదని, పాల తనిఖీ యంత్రాంగాన్ని పటిష్ఠం చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

పాడి కేంద్రం వద్ద నెలకొల్పదంచిన పాల పొడి కర్మాగారం నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చినదని 1974 ప్రాంతరుణం నుంచి ఇది పని చేస్తుందని ఆయన అన్నారు.

ఈ కర్మాగారంపై ఖర్చు రు1,22కోట్లని, ఇందులో 55 లక్షల రూపాయల విలువయిన సామగ్రి ఇదివరకే చేరిందని ఆయన చెప్పారు. 1973—74లో పాత పథకాల అనుసరించి కొనసాగించడానికి కొత్త పథకాలను చేబట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పాడి వర్తకమ అభివృద్ధి శాఖకు 88 లక్షల రూపాయిలను కేటాయించినదని ఆయన తెలిపారు.

——:o:——

జగ్గారంలో అగ్ని ప్రమాదం: ఒక స్త్రీ మృతి

కొత్తగూడెం, జూన్ 3 : కూనవరానికి సమీపంలో గల జగ్గారం గ్రామంలో గత బుధవారంనాడు జరిగిన అగ్ని ప్రమాదంలో 82 పూరిళ్లు దగ్ధమైనవి. ఈ సంఘటనలో ఒక వృద్ధ స్త్రీ మంటలలో చిక్కుకుని మరణించింది.

కొంతమేరకు ధాన్యం, పొగాకు నిల్వలు కూడా పరశురామ్ స్త్రీతి అయినవి.

ఉపఖండం సమస్యలపై పాకిస్తాన్ వింత వైఖరి

భారత్‌పై ఒక వంక విరుచుకొనిపడుతూ మరో వంక చర్చలకు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 3 : ఉప ఖండంలోని మానవతా సమస్యల విషయంలో పాకిస్తాన్ ఇంకా ఒకవంక విరుచుకొని పడుతూనే మరొక వంక సరసంగా ప్రవర్తిస్తున్నది.

యుద్ధ ఖయిదీలను బంగ్లాదేశ్‌కు తరలించకుండా భారత్‌ను నిరోధించాలనికోరుతూ ప్రపంచ న్యాయస్థానంలో పాకిస్తాన్ వేసిన దావాపై రేపు న్యాయస్థానం విచారణప్రారంభించబోతోంది. ఇదే సమయంలో ఇస్లామాబాద్‌లో అధికార ప్రతినిధి నిన్న ఒక ప్రకటన చేస్తూ యుద్ధ ఖయిదీల బదలాయింపు సహా అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఉభయ దేశాల మధ్య "చర్చలు" త్వరలో ప్రారంభం కాగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

——:o:——

వాతావరణం

మద్రాసు, జూన్ 3 : కోస్తాఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోను రానున్న 48 గంటలలో ఒక మోస్తరునుంచి భారీవర్షం పడవచ్చు. రాయలసీమలోని కొన్ని చోట్ల కూడా ఒక మాదిరి వర్షం పడ వచ్చు.



సరిహద్దులలో పాకిస్తాన్ సైన్యాల సంచలనం: రక్షణమంత్రి ప్రకటన

చండీఘర్, జూన్ 1 : సరిహద్దులో పాకిస్తానీ సాయుధ దళాల సంచలనాన్ని గురించి కొన్నివార్తలు వస్తున్నవని రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు వెల్లడించారు.

అయితే ప్రమాదం ఏమి లేదని, ఆందోళన చెందవలసిన అవసరం ఏమి లేదని శ్రీ రామ్ పత్రికా విలేఖరులతో అన్నారు.

పరిస్థితిని గురించి ప్రభుత్వానికిపూర్తిగా తెలుసునని, జాగ్రత్తగా గమనిస్తున్నదని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు చైనా బాంబర్లను (యుద్ధ విమానాలు) సప్లయి చేసిందన్న వార్త భారతరక్షణకు ప్రమాదకరంకాదా అని, ఉపఖండంలో ఉద్రిక్తతను సృష్టించలేదా? అని విలేఖరులు ప్రశ్నించగా, ఏ రాష్ట్రానికైనా ఏ దురాక్రమణ దారునికైనా తగిన సమాధానం చెప్పగలదని శ్రీ జగ్జీవనరామ్ తెలిపారు.

భారత్—బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన పాకిస్తాన్‌కు ఆమోదకరం కాదని ఇద్దరు పాకిస్తానీ మంత్రులు జాతీయ అసెంబ్లీలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, అలాంటి ప్రకటనలపై మనం ఆధారపడ జాలమని, ఒకదేశం నుంచి లాంటి ప్రాయమైన సమాధానం కోసం భారత ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని మంత్రి చెప్పారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఈ ప్రతిపాదనకు పాకిస్తాన్ సమాధానం పంపడంలో ఆలస్యానికి కారణం, ఆదేశపు ఆంతరంగిక సమస్యలని అన్నారు.

విద్యార్థులచే పరీక్షా పత్రాల దగ్ధం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : చంచల్‌గుడాలోని జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థులు నిన్న ఫిజిక్స్ పరీక్షకు హాజరై, పరీక్ష పత్రాలతో (ఆన్సర్ షీట్లు) బయటకు వచ్చి, వాటిని కళాశాల అసెంబ్లీ హాలులో తగులబెట్టారు.

కొందరు విద్యార్థులు బాగా కాపీ కొడుతున్నట్టు ప్రిన్సిపాల్ చేసిన ఫిర్యాదుపై కళాశాల అధికారులకు తోడ్పడేందుకు పోలీసులు వచ్చారు. ఈలోగా విద్యార్థులు పరీక్షాహాలునుంచి బయటకు వచ్చివేసి, అసెంబ్లీహాలులో చేరి, పేపర్లు తగులబెట్టారని పోలీసులు చెప్పారు.

తర్వాత విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోతూ, ప్రిన్సిపాల్‌ను బదిలీ చేసే వరకూ తాము పరీక్షలు వ్రాయమని చెప్పారు.

సికింద్రాబాద్‌లో నగలదొంగ అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : సికింద్రాబాద్‌లోని సైనిక ప్రాంతంలో అనేక దొంగతనాలకు కారకుడైన ఒక వ్యక్తిని పోలీసులు ఇటీవల అరెస్టుచేసి అయిదువేల రూపాయల విలువగల ఆస్తులను స్వాధీనపరచుకున్నారు.

ట్రిమల్‌గిరి పోలీసు స్టేషన్‌కు చెందిన డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టరు చంద్రయ్య సెల్వరాజ అనే ఈ దొంగను అరెస్టుచేశారు.

అతడు నగలు, రేడియోలు, ట్రాన్సిస్టర్లు, వస్త్రాలు మొదలైనవాటిని దొంగిలించినట్లు కనుగొనబడింది. నిందితుడు చెప్పిన సమాచారం ఆధారంగా దొంగిలించబడిన వస్తువులను మద్రాసు, విజయవాడలనుంచి తెచ్చి స్వాధీనపరచుకున్నారు.

ఢిల్లీ మ్యూజియంలో దొంగతనంచేసిన ప్రముఖ దొంగ యూదగిరికి సెల్వరాజు సహచరుడని కనుగొనబడింది. యూదగిరికి 1969 లో అరెస్టు చేశారు. సెల్వరాజు ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో వుంచారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతున్నది.

——:o:——

శ్రీమతి సంకులమ్మ మృతికి గవర్నర్ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : ఇర్గీడు ప్రముఖ సంజీవయ్యతల్లి శ్రీమతి సంకులమ్మ మృతికి రాష్ట్రగవర్నర్ శ్రీ గౌడూభాయ్ తేరామ్ తమ సానుభూతిసందేశాన్ని తెలుపుతూ టెలిగ్రామ్ పంపారు.

స్త్రీల మెడలలోని నగలు త్రెంచుకుపోయే దొంగ అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : సికింద్రాబాద్‌లోని జనసంచారం అంతగా ఉండదని కొన్ని ప్రాంతాల రాత్రిపూట ఆడవాళ్ల మెడలలోని బంగారపు గొలుసులను, ఇతర ఆభరణాలను త్రెంచుకుపోయే ఒక వ్యక్తిని గురువారంనాడు పోలీసులు అరెస్టు చేశారు.

పద్మారావునగర్, చిలకలగూడా వంటి ప్రాంతాలలో సాయం సమయంలోనూ, రాత్రిపూట ఒంటరిగా వెళ్లే ఆడవాళ్లను సైకిళ్ల మీద వచ్చే కొంతమంది వ్యక్తులు అటకాయించి వారివద్ద ఉండే బంగారం గొలుసులను అపహరించుకు పోతున్నారని పోలీసులకు చాలా ఫిర్యాదులు వచ్చాయి. ఈ దోపిడికి లోనైనవారు వేరన్నుల ఆనవాళ్లను కూడా తెల్పారు.

చిలకలగూడా పోలీసుస్టేషన్ సి. ఐ. డి. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అల్తాఫ్ అహ్మద్ ఈ సందర్భంలో ఆ ప్రాంతంలోని ఒక పాత నేరస్థుని అనుమానించి అరెస్టు చేశారు. పద్మారావునగర్‌లో మూడుసార్లు బంగారు గొలుసులు త్రెంచుకుపోయినట్లు నిందితుడు అంగీకరించాడు. అతడు చెప్పిన ఆచూకీని పురస్కరించుకుని ఆరుతులాలు బరువుగల రెండు బంగారు గొలుసులను, ఇతర ఆభరణాలను పోలీసులు పట్టుతున్నారు.

నిజాంబాద్ డివిజనల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. రామచంద్రరావు పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగుతున్నది.

——:o:——

కొట్టాయం, జూన్ 3 : ఢిల్లీ విమాన ప్రమాదంలో మరణించిన శ్రీమతి దేవకి గోపీదాస్ భాషా అల్ప సంఖ్యాకవర్గాల కమీషనర్ జ్ఞాపకార్థం నిన్న రాత్రి ఇళ్ళ ప్రార్థనలు జరిగాయి.

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో శ్రీ సరీన్ పర్యటన

గుంటూరు, జూన్ 3 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ జూన్ 20, 21 తేదీలలో నాగార్జునసాగర్ ఆయకట్టు సందర్శిస్తారని, నాగార్జునసాగర్ ఆయకట్టు రైతుల సంఘం కార్యదర్శి శ్రీ డి. వీరయ్య నేడొక ప్రకటనలో తెలిపారు.

ఆయకట్టుదారులు తమ సమస్యలపై వివరంగా వినతిపత్రం తయారుచేసి, శ్రీ సరీన్‌కు సమర్పించాలనిదిగా ఆయన కోరారు.

నాయకత్వంలో మార్పు: యు. పి. కాంగ్రెస్ శాసనసభ్యుల విజ్ఞప్తి

కాంగ్రెస్ అధ్యక్షునితోను, హోంమంత్రితోను జైస్వాల్, సుబేదార్‌సింగ్ వర్గాల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 3 : ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభ్యులు రెండు బృందాలుగా నిన్న ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మను వేర్వేరుగా కలుసుకొన్నారు. ఒక బృందానికి శ్రీ సిల్గ్రామ్ జైస్వాల్, మరొక బృందానికి శ్రీ సుబేదార్ సింగ్ నాయకత్వం వహించారు.

శ్రీజైస్వాల్ ఆయన సహచరులు కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితులను కూడా కలుసుకొని సాయుధ పోలీసుల తిరుగుబాటు కరిమిలా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితి గురించి వివరించారు.

రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను, ప్రభుత్వం ప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి కేంద్ర నాయకత్వం అవసరమయిన చర్యలు గైకొనాలని శ్రీజైస్వాల్ కోరారు.

రాష్ట్రంలో పార్టీ నాయకత్వాన్ని మార్చడం ద్వారానే పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠను మెరుగుపరచడం సాధ్యమని శ్రీ సుబేదార్‌సింగ్ అభిప్రాయపడుతున్నారు.

సాధ్యమయినట్లయితే నాయకత్వాన్ని మార్చాలని తాను కూడా భావిస్తున్నట్లు శ్రీజైస్వాల్ విలేఖరులతో చెప్పారు. అది ఆవసరంలేని పక్షంలో శ్రీ త్రిపాఠీ అవినీతి పరులయిన ఆసమ్మర్థులయిన వారిని మంత్రివర్గంనుంచి బర్తరఫ్‌చేసి మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని ఆయన సూచించారు.

తాను "ఖచ్చితంగా" రాజీనామా చేయడం లేదని, మంత్రివర్గంలో ప్రస్తుతానికిమార్పులు తీసుకొని రావడంలేదని శ్రీ త్రిపాఠీ బహిరంగ ప్రకటన చేసినప్పటికీ, ఆయన ఈ నేల ఇక్కడకు వచ్చినప్పుడు రాష్ట్రంలోని పరిస్థితిని గురించి పర్యాలోకన కావించి అవసరమయిన చర్యలు తీసుకోగలరని తెలుస్తోంది.

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పరిపాలన వ్యవస్థను రాజకీయ వ్యవస్థను త్వరలో మెరుగుపరచవలసి వున్నదని కేంద్ర నాయకత్వం భావిస్తోంది. అయితే ఇది ఏవిధంగా సాధిస్తారో తెలియరాలేదు.

యు. పి. ప్రభుత్వానికి ప్రత్యేకాధికారాలు

లక్నో, జూన్ 3: ఏప్రభుత్వోద్యోగినైనా దర్యాప్తుగాని, విచారణగాని లేకుండా గర్తరప్ చేసే ప్రత్యేకాధికారాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దత్తం చేసుకున్నది.

పాత నిర్బంధాన్ని నిబంధనను సవరించి కొత్త వాటిని చేర్చుతూ ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన జారీ చేసింది.

ఈ నిబంధనను వినియోగించే అధికారం ఒక్క గవర్నర్‌కు మాత్రమే ఉంటుంది. ఇటీవల సాయుధ పోలీసులు తిరుగుబాటు జరిపిన వలితంగా ప్రభుత్వం ఈ కొత్త నిబంధనను చేర్చింది.

పట్టుబోయే బిడ్డ ఆడో, మగో తెల్పి చెప్పేందుకు శాస్త్రీయ పద్ధతి

న్యూఢిల్లీ, జూన్ 3: ఇక్కడ ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ సంస్థలోని డాక్టర్లు త్వరలోనే అత్యంత ఆధునికమైన పద్ధతిని ఉపయోగించి పుట్టబోయే బిడ్డ ఆడో, మగో ముందుగానే చెప్పగలుగుతారని ఆ సంస్థకు చెందిన శాస్త్రవేత్త ఒకరు నేడు తెల్పారు.

ఈ పద్ధతిని ఉపయోగించి ప్రసవానికి కొన్ని నెలలముందే బిడ్డకు ఏవైనా లోపాలు ఉన్నాయేమో చెప్పవచ్చునని అప్పుడు నవమాసాలు మోసి బిడ్డను కనాలో లేక గర్భస్రావం చేయించుకోవాలో గర్భవతిగా ఉన్న స్త్రీ నిర్ణయించుకునే వీలు కలుగుతుందని కూడా ఆయన చెప్పారు.

పిండం ఆడో,మగో, సవ్యంగా ఉన్నదో, లోపాలు ఏవైనా ఉన్నాయో తెలుసుకునేందుకు తల్లి గర్భాశయంలో దిగ్గుచుట్టూ ఉండే "అమ్నియాటిక్ ద్రవం" నొక్కగా తీసి పరీక్షిస్తే చాలునని డాక్టరుతెల్పారు.

ఎదుగుతున్న పిండం విడిచిపెట్టే జీవ కణాలు ఈ ద్రవంలో ఉంటాయని తల్లి పొత్తికడుపులో ఒక సూది గుచ్చడంద్వారా ఈ ద్రవాన్ని కొద్దిగా తీయవచ్చునని వివరించారు.

"అమ్నియో సెంటెసిస్" అనబడే ఈ పరీక్షను గర్భధారణ జరిగిన 14వ వారం నుంచి 18వ వారం వరకు జరుపవచ్చు.

కుటుంబంలో మానసిక వ్యాధులుగాని లేక జనన సంబంధమైన వ్యాధులుగాని ఉన్న సందర్భాలలోను, అంతకు ముందు వికలాంగులైన బిడ్డలను కన్న స్త్రీల విషయంలోను, పసుగ్గు ముదిరిన తరువాత గర్భవతులైన స్త్రీల విషయంలోను ఈ పరీక్ష జరుగుతుంది.

జీవ కణాలలో నల్లగా దారంలాగ ఉండే "క్రోమాసోమ్"లను శస్త్రచికిత్సల మైక్రోస్కోపుతో పరిశీలించి పాటు తీసి పిండం ఆడో, మగో కనుగొనవచ్చునని లండన్‌లో శిక్షణపొంది, ప్రస్తుతం ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ సంస్థ అనాటమీ శాఖలో పనిచేస్తున్న డా. కిరన్‌కు బేరియా తెలియజేశారు.

మామూలు మనిషిలో లింగాన్ని నిర్ణయించే ఒక జత క్రోమాజోమ్‌లు సహా మొత్తం 46 క్రోమాజోమ్‌లుఉంటాయి. లింగాన్ని నిర్ణయించే క్రోమాజోమ్‌లు రెండూ ఒకే విధంగా ఉంటే బిడ్డ ఆడ పిల్ల అవుతుంది. అట్లా కాక ఆ రెండు క్రోమాజోమ్‌లలోనూ తేడా ఉంటే బిడ్డ మగపిల్లవాడు అవుతాడు.

అంతేకాక బిడ్డయొక్క క్రోమాజోమ్‌ల పరిమాణాన్ని, ఆకారాన్ని సంఖ్యను పరిశీలించడం ద్వారాను ఆ ద్రవాన్ని అనుశీలించడం ద్వారాను డాక్టర్లు ఆ బిడ్డకు చికిత్సకు లొంగని మానసిన వ్యాధులు గాని, జన్య సంబంధమైన వ్యాధులు గాని ఉన్నవేమో ముందుగా చెప్పగలుగుతారు.

"ఈ పరీక్షలో అవసరమైన లక్షణం ఏమైనా కనిపిస్తే, తల్లి ఇష్టపడితే గర్భస్రావం చేయవచ్చు" అని డా. కుబేరియా వివరించారు.

ఈ సందర్భంలో పరిశోధన సంస్థలు పొందినట్లయితే తల్లిదండ్రులకే కాక, దేశానికి కూడా వారిగా ఉండే వికలాంగుల మానసిక వ్యాధిగ్రస్తుల జనాభా ఎలా ఎంతో మేలు కలుగుతుంది.

జూనియర్ ఇంటర్ తరగతులు

ఈ నెల 9 నుంచి జులై 8 వరకు మూసివేత

హైదరాబాద్, జూన్ 3 : ఆంధ్రప్రాంతంలో నేడు సెంపుల నిమిత్తం జూనియర్ ఇంటర్మీడియెట్ తరగతులను జూన్ 9 నుంచి జూలై 8వ తేదీవరకు మూసి వేయాలని ఇంటర్మీడియెట్ బోర్డు నిర్ణయించినట్లు ప్రభుత్వజూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. లోకేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుతంవున్న ఎండలు, నీటికొరత దృష్ట్యా, జూనియర్ కళాశాలలు, డిగ్రీకళాశాలల్లో ఇంటర్మీడియెట్ తరగతులు జూన్ 18 కి బదులు జూలై 9 నుంచి మళ్ళీ తెరవడానికి బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని ఆయన అభినందించారు.



రాష్ట్రంలో ప్రజాయుత్త ప్రభుత్వం తిరిగి ఏర్పాటుకు కృషి

అందరికీ అంగీకారమైన పరిష్కారం కనుగొనాలని రాష్ట్ర నాయకులకు శ్రీ వెంకటస్వామి హితవు

(ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : రాష్ట్రంలో మామూలు పరిస్థితి నెలకొనేదని కనుక ఇక ఎంతమాత్రం రాష్ట్రపతి పాలనను కొనసాగించనీయుటం సబబుకాదు అని, కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

నిన్న ఇక్కడ వై. ఎస్. పి. ఏ. హాలులో, ఆంధ్రప్రదేశ్ ప్రజాలోగ, ఆయకట్టు ఉద్యోగుల సంఘం వారిక మహాసభను ప్రారంభించి ఆయన మాట్లాడారు.

రాష్ట్ర స్థాయిలోని నాయకులు, విభిన్న అభిప్రాయాలు కలవారంతా తమలో తాము ఒక అంగీకారానికి వచ్చి తమ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించి, రాష్ట్రంలో ప్రజాస్వామిక పద్ధతిలోని ప్రభుత్వాన్ని నెలకొల్పుటకు అనుమతించవలసిందిగా కేంద్రాన్ని కోరాలని ఆయన సూచన చేశారు. తమ కింద పనిచేసే ఉద్యోగుల పట్ల పై అధికారులు అనుచితంగా వ్యవహరించే పద్ధతిని ఆయన విశేషంగా విమర్శించి, చేసిన తప్పులకు మామూలు ఉద్యోగులను ఏరకంగా శిక్షించటం జరుగుతుందో, ఆఫీసర్లను కూడా తప్పులుచేస్తే అదే విధంగా శిక్షించవచ్చును, అని పేర్కొన్నారు. భారత్‌వంటి ప్రజాస్వామిక దేశంలో, అధికారుల అక్రమ పెత్తందారీతనాన్ని సహించటం జరుగదు. అనిఆయన హెచ్చరించారు.

పారిశ్రామిక వివాద చట్టాన్ని సవరించే విషయంలో భారత ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని, అందులో సవరణ చేసేటప్పుడు ప్రజాస్వామ్య ఆసుపత్రి ఉద్యోగుల విషయం కూడా లక్ష్యంలో పరిధిలో లేవటం జరుగుతుందో ఆయన హామీ ఇచ్చారు.

ఈవర్షాకాలంలో మంచి వానలు కురవాలని దేవుని ప్రార్థించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ సమస్యను పరిష్కరించేందుకు ఒక పరిష్కారం రూపొందించవలసిన అవశ్యకతను గురించి రాష్ట్ర మాజీ కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య వాక్రి చెప్పారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ సుఫ్యాన్, ప్రతినిధులు సమావేశంలో ఆమోదించబడిన తీర్మానాలు ప్రతిని కేంద్ర ఉపమంత్రికి సమర్పిస్తూ, 10 మొదలు 15 ఏళ్లనుంచి పని చేస్తున్న 1400 మంది పైగా పెట్టుబడ్స్ కార్మికుల సర్వీసులను ఇంకా క్రమబద్ధం చేయకపోవడం, వారి సర్వీసును క్రమబద్ధం (రెగ్యులరైజ్) చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహాసభ సమావేశానికి, సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ఏ. రవూఫ్ అధ్యక్షత వహించారు.

శ్రీ షుకూర్, హోల్డ్‌సిటీ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ శ్రీ నాగరాజ్‌రావు, శ్రీ ఎం. జె. ఖాన్ కూడా ప్రసంగించారు.

"అద్భుతమైన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము, అనేక లాభదాయకమైన, కుటీర పరిశ్రమలలో వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతి నెలా వేలకు వేలు సంపాదించుకొన్నారు. దీనియందు 224 పుటలు ఉన్నవి. వెల: రు. 10 చేతివ్రాతలు 464 పుటలు వెల: రు. 16 తపాలా ఖర్చు 3.00
Cottage Industry (AL-8) P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6

వ్యాపారము

మీ విరామ కాలములో ఉత్పత్తి శ్రేష్ఠికి చెందిన కార్డింగులు మరియు నూటింగులకు ఆర్డర్లు సేకరించి, వెల 1 కి రు. 500/— జేబు ఆంతకుపైన సంపాదించండి. కాంపిల్సు కు వ్రాయండి. ఉచితముగా పంపెదము.
Saroj Textile Mills, Ludhiana.

విద్యా విషయము

RADIO SERVICING COURSE
గవర్నమెంటు ఐ. ఎస్. సి. మరియు లండన్ టిక్నికల్ పరీక్ష నిమిత్తం కోర్సులలో అడ్మిషనులు లభించును. పి. యు. సి. / సెకెండ్ కాని ఎస్. ఎస్. ఎల్. సి. లు ఒక సంవత్సరం వృధా కాకుండా మా కోర్సులలో చేరవచ్చును. రైల్వేలు, తంతి తపాలా శాఖ, భారత్ ఎంక్రాఫ్ట్ లిమిటెడ్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వగైరాలలో ఉద్యోగములకు మంచి అవకాశము.
V. S. Rajagopalan's Radio Institute, (గవర్నమెంటు పరిగణించినది) [స్థాపితం: 1938] స్మిత్‌లెన్, మద్రాసు—2 (స్పెన్సర్ వద్ద — ఐ. ఒ. బి. ఎదుట) ప్రాస్పెక్టస్ 50 పైసలు ఎం. ఒ. చేయండి. ఫోన్: 86113.

అంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫార్ చైల్డ్ వెల్ ఫేర్
వారిచే నడుపబడు
మానసికముగా వెనుకబడియున్న బిడ్డలయొక్క పునరావాసకేంద్రము
3 మరియు 12 యేండ్ల మధ్య వయస్సు కలిగియుంటూ, మానసికముగా వెనుకబడియున్న బిడ్డలు గల తలిదండ్రులు యీ కేంద్రము యొక్క సేవలను ఉపయోగించుకొనవలసినదిగా కోరబడ్డవారు. పరీక్ష ద్వారా తగినవని ఋజువు చేయబడిన కేసులు మాత్రమే ప్రవేశము పొందగలవు. కావున యీ విషయములో 1973 జూలై ఆఖరులోగా దరఖాస్తులను, క్లినికల్ సైకాలజిస్టు, శిశు గృహం, రాజభవన్ రోడ్, సోమాజీగూడా, హైదరాబాద్—500004 వారికి పంపగోరబడ్డవి నది.
డాక్టర్ పి. తిరుమలరావు,
ఆనరరీ జనరల్ కార్యదర్శి.

దక్షిణ మధ్య రైల్వే
విజయవాడ డివిజన్,
ఎర్రుపాలెం బ్రాంచి
టెండరు నోటీసు నెం. 322
వివరాలు: విజయవాడ డివిజన్— రాజమండ్రి— వాల్తేరు సెక్షన్— రాజమండ్రి మరియు కడియం స్టేషనుల మధ్య లైనులో 578/6 కి. మీట నుండి 587/12 కి. మీ. వరకు 52 44.65 కె. జి. రెయిల్సును 3 రెయిల్ పాసల్సుగా స్ట్రాసన్ వెల్డింగు చేయుట.
సదరు టెండరు ఫారములను అందుకొనుటకు లోగడ ప్రకటింపబడిన కడపటి తేదీ యిప్పుడు తేదీ 13—6—73 సా. 3 గంటలవరకు పొడిగింప బడినది.
1. టెండరు ఫారములు జారీకి (స్వయంగా పొందుటకు) కడపటి తేదీ 11.6.73.
2. ఎర్నెస్టు సొమ్ము చెల్లించుటకు కడపటి తేదీ 12.6.73.
3. టెండర్లు దాఖలు చేయుటకు కడపటి తేదీ 13.6.73 సా. 3 గంటలు.
ఇతర షరతులన్నియు లోగడ ప్రకటించినట్లే యెంతమాత్రము మార్పులేకుండును.
డివిజనల్ సూపరింటెండెంట్
విజయవాడ.
Pub 95/73-/4

ఆంధ్రసచిత్ర వారపత్రిక చదవండి!

హోమియోపతి రిజిస్ట్రేషన్
హోమియోపతిక్ డాక్టరుగా రిజిస్ట్రేషన్ పొందగోరువారు మాకు వెంటనే వ్రాయండి
Board of Homeopathic Practitioners, Punjab, Fazilka/Punjab)

అదృష్ట జీవిత మున్నదా?
తెలుగుకువేరారు కార్డుపై పండుపేరు, సుమారువయస్సు కార్డువ్రాసేటైం, పూర్తి పేరు, అడ్రసు వ్రాయండి. కేరళజ్యోతిష్య శాస్త్రరీత్యా, ఉద్యోగ, వ్యాపారము, వ్యవహారము, స్త్రీసుఖం, లాటరీ, అదృష్టమడియలువగైరా వివరములతో 12 నెలలకు వ్రాసి రు.2.75కు వి. పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి చెందిన ఎం. షరీఫ్, జ్యోతిషి, 2—వ లైను, పాత్రూరివారితోట, గుంటూరు— 1.(ఎ.పి.)

ఏజెంట్లు కావలెను
ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతదేశపు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
పర్లాకిమిడి	గంజాం
నరసన్నపేట	శ్రీకాకుళం
హనుమాన్‌జంక్షన్	కృష్ణా
కూచి పూడి	"
జడ్చర్ల	మహబూబ్‌నగర్
గూడూరు	కర్నూలు

మేనేజరు, ఆంధ్రపత్రిక.

కావలెను
వోరియంటల్ సంస్కృత కళాశాల
భీమవరం (ప. గో. జిల్లా)
పై కళాశాలకు ఈ క్రింది అర్హతలుగల పండితులు కావలెను.
భాషాప్రవీణ I లేక II క్లాసు—ముగ్గురు
విద్యాప్రవీణ I లేక II క్లాసు— ఒకరు
25—6—73 లోగా అప్లికేషన్లు కరస్పాండెంటుగారికి, కాసీని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు వారికి పంపవలెను.
భీమవరం 2—6—73 | పి. రామమూర్తి, బి.ఎ.బి.ఎల్. కరస్పాండెంటు

విల్ నోటీసు
కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ముస్తాబాదా గ్రామ కాపురస్తులు పాలడుగు పేరయ్య గారి కుమారుడు నాగభూషణంగారు తేది 5—1—1972న విజయవాడ గవర్నమెంటు ఆసుపత్రిలో తమపేరుతో ఉండే యీవంటి స్థిరచరాస్తులన్నిటినీ ఒకవిల్ వ్రాసినారనియు వారు 15—2—1972న చనిపోయినారనియు తెలుపుచూ వారి భార్య కమలాదేవిగారు యీ ఆఫీసులో సదరు విల్‌ను విచారణ జరిపి రిజిస్టరు చేయవలసినదిగా కోరుచూ 26.5.73న దాఖలుచేసిరి. సదరువిల్ విచారణ ఈ ఆఫీసులో తేది 24—6—1973న ఆరంభింపబడును. గాన సదరు విల్ వ్రాయబడిన విషయమై ఆక్షేపణ యున్నవారు 24—6—1973న గాని అంతకు ముందుగాని యీ ఆఫీసులో హాజరయి తమ ఆక్షేపణలను తెలియ జేసుకొనవచ్చును.
వై. వి. శ్రీరామారావు,
సబ్ రిజిస్ట్రారు.
విజయవాడ, తేది 28—5—1973.

ది పాలకొల్లు కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్, పాలకొల్లు, పశ్చిమగోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్
1972—73 స్టాకు నుండి డి—30 గ్రేడ్ పంచదార 1403 క్వింటాళ్లు కొనుగోలు చేయుటకై క్రీ సేల్ సంచదార లైసెన్సు హోల్డర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ సరిసరాలను యీ క్రింది విధముగా విక్రయింపబడును.

ఒక్కొక్క దాన క్వింటాళ్లలో విక్రయింపబడు పంచదార సరకు పరిమాణం	టెండర్లు అందుకొనుటకు ఆఖరుతేదీ	భాగావర్సబడిన స్టాకును విజయం పొందిన టెండర్లచే తీసికొనిపోవుటకు కడపట తేదీ
350	4—6—73	7—6—73
350	8—6—73	15—6—73
3[illegible]0	16—6—73	22—6—73
353	23—6—73	30—6—73

[illegible] విక్రయింపబడుటట్లుగా పైన చూపగబడిన పరిమాణము మార్పు చేయ[illegible] నగవచ్చును, మరియునూ పనియుము పూర్తిగా మేనేజింగ్ డైరెక్టరు వారి యిష్టానుసారం స్వంతంగా జరగవలసినది. టెండర్లు [illegible] టెండర్లు గుర్తించగోరబడ్డవి నది. టెండర్లు [illegible] తేదీలో హాజరైయున్న టెండర్లు యెదుట సా. 3—10 గంటలకు తెరవబడును. గమ్యక్కు వామము టెండర్లు అందుకొనుటకు నిర్ణయింపబడిన తేదీనాడు యీ టెండర్లు సా. 3 గంటలవరకు అంగీకరింపబడును. టెండరర్లు తనిఖీకొరకై తమవద్దగల [illegible] పైసెన్సులను చూపవలెను. పెట్టుబడికి రు. 2 వంతున చెల్లించవలెను. ఇవియు మరియు నిబంధనలలో కూడిన టెండరు పారము ఆఫీసులో లభ్యపడుతుంది.
మేనేజింగ్ డైరెక్టర్

విమానాశ్రయాలలో సౌకర్యాల పటిష్టీకరణ:

సిఫార్సుల నిమిత్తం బృందం నియామకం

న్యూఢిల్లీ, జూన్ 3 : దేశంలోని నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలలో విమానాలు నడిపించడానికి, విమానాశ్రయాలకు విమానాలు చేరడానికి దిగడానికి సహాయపడేందుకు ప్రస్తుతం గల సదుపాయాలను త్వరగా సమీక్షించడానికి పౌర విమానయాన శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. సిహాడాల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి బృందం ఏర్పాటు చేయబడింది.

ఈ సదుపాయాల పటిష్టీకరణ, నిర్వహణ మొదలైన విషయాలకు సంబంధించి ఖచ్చితమైన సిఫార్సులు చేయవలసిందని ఈ బృందాన్ని కోరడం జరిగింది.

పౌర విమానయానశాఖ మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ నిన్న జెనీవా నుంచి తిరిగి వచ్చిన వెంటనే ఏర్పాటు చేసిన ఉన్నతాధికారుల సమావేశంలో ఈ బృందం ఏర్పాటుకు నిర్ణయం జరిగింది.

గురువారం రాత్రి సంభవించిన బోయింగ్ విమాన ప్రమాదం పర్యవసానాన్ని ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించటం జరిగింది. పైలట్ల శిక్షణ, లైసెన్సులజారీకి సంబంధించి అనుసరించే పద్ధతులను సమీక్షించాలని సమావేశం నిశ్చయించింది.

ప్రత్యేక బృందం తన నివేదికను జూలై 1వ తేదీ నాటికి దాఖలు చేస్తుంది. విమానం కూలిపోయిన పరిస్థితులపై దర్యాప్తును నియమించబడిన న్యాయస్థానం నివేదిక కూడా అప్పటికి ప్రభుత్వానికి అందుతుంది.

నిన్న నియమించబడిన బృందంలో అంతర్జాతీయ విమానాశ్రయ అధికార వ్యవస్థ అధ్యక్షుడు శ్రీ ఇస్రాని, పౌర విమానయాన శాఖ డైరెక్టర్‌జనరల్ శ్రీ ఎస్. రామతీర్థం, ఎయిర్‌వైస్‌మార్షల్ శ్రీ ఎస్.ఎ.హుస్సేన్, ఇండియన్ ఎయిర్‌లైన్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. కె. ఉన్ని, అబ్జర్వేటరీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. కోటేశ్వరన్ ఉన్నారు. వైమానిక మార్గాలు, ఎరోడ్రోమల డైరెక్టర్ శ్రీ పి. కె. రామచంద్రన్ బృందం కార్యదర్శిగా ఉంటారు.

ఈ సమావేశం జరిగిన వెంటనే డాక్టర్ కరన్‌సింగ్ ప్రమాదస్థలాన్ని సందర్శించారు. జెనీవాలో ప్రారంభం కానున్న టూరిజం మహాసభకు సకాలంలో హాజరయ్యే నిమిత్తం నేటిసాయంత్రం తాను బహుశా జెనీవాబయలుదేరి వెళ్లవచ్చునని ఆయన నిన్న యిక్కడకు రాగానే చెప్పారు.

కేంద్రంలో మార్పులు జరిగే సూచన

న్యూఢిల్లీ, జూన్ 3 : ఉక్కుశాఖామంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం మృతి కారణంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ మంత్రివర్గంలో కొన్ని మార్పులు చేయవచ్చునని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీమతిగాంధి జూన్ 14 న విదేశ పర్యటనకు బయలుదేరవలసి ఉన్నది. కేంద్ర మంత్రివర్గంలో మార్పుల విషయంపై వచ్చేవారం ఆమె నిర్ణయం తీసుకోవచ్చునని భావింపబడుతోంది. నేడే ఉక్కు శాఖ విషయంలో శ్రీమతి గాంధి తాత్కాలికమైన ఏర్పాటును చేయవచ్చునని, జూన్ నెలాఖరుకు విదేశాలనుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆమె మంత్రివర్గ స్వరూపాన్ని గురించి పరిశీలించవచ్చునని కూడా ఇక్కడ అనుకుంటున్నారు.

శ్రీ టి. ఎ పాయ్, శ్రీ డి. ఎస్. హక్సర్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే, ఐరోపా పర్యటన రద్దుచేసికొని వచ్చిన పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ప్రధానిని కలుసుకొన్నారు.

కెనడా, యుగోస్లావియా, ఫిజి, టోంగాలలో రెండువారాలపాటు జరుపదలచిన తమ పర్యటనను తగ్గించుకోవాలని శ్రీమతి గాంధి అనుకుంటున్నారని వచ్చినవార్తలు అధికారికంగా ధృవీకృతం కాలేదు.

— — — :o:— —

పంచదార ధర : ప్రభుత్వ నిర్ణయం

విజయవాడ, జూన్ 3 : దేశ వ్యాప్తంగా పంచదార ధర కిలో 2—15 గా ప్రభుత్వం నిర్ణయించింది గ్రామీణ ప్రాంతాలలోగాని పట్టణాల ప్రాంతాలలోగాని వ్యాపారస్తులు ఈ ధరకే కార్డు హోల్డర్లకు పంచదార అమ్మవలసి వుంటుందని కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

నిర్ణీత ధర కాక ఏ వ్యాపారస్తులైనా అధికధరకు పంచదారను విక్రయిస్తే ప్రజల రెవిన్యూ డివిజనల్ అధికారికిగాని, తహసీల్దారుకుగాని, పౌర సరఫరాల అధికారికిగాని ఫిర్యాదు చేయవలసిందిగా ఆయన కోరారు.

సినిమా 'హీరో' కాబోయి మానివేసిన శ్రీశంకరగిరి!

విజయవాడ, జూన్ 3 : రాష్ట్రపతి కుమారుడు ఎం. పి. అయిన శ్రీ శంకరగిరి కొన్ని కన్నడ చిత్రాలను నిర్మించటమేగాక దర్శకత్వం వహించటం కూడా చేశామని ఈ మధ్యనే ఆయన గౌరవార్థం ఫిలిం ఫిన్స్ సంఘం అధ్యక్షుడు శ్రీ తుర్లపాటి కుటుంబరావు చేసిన విందులో పేర్కొన్నారు. కొన్ని కన్నడ చిత్రాలకు పాటలు కూడా రాసిన శ్రీ శంకరగిరి, తాను రాజకీయవేత్తగాక సినిమా నటుడు అయ్యే ప్రమాదం తమతండ్రిగారే తప్పించారని అన్నారు. ఒకప్పుడు ప్రఖ్యాత నటుడు శ్రీజెమినీ గణేశన్‌ను శ్రీవాసన్ తీసుకోకపోవ్వడం శ్రీశంకరగిరినే హీరోగా బుక్ చేసుకున్నారట! శ్రీ వి. వి. గిరి అంగీకరించలేదు. పిత్రువాక్యపరిపాలనచేసిన శ్రీ శంకరగిరి ఈవాడు రాజకీయ రంగంలో వున్నారు. ఈ గోష్ఠికి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కూడా హాజరైనారు.

ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె భత్యం చెల్లింపులో కొత్త పద్ధతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : ఉత్తమ ఫలితాలను సాధించటానికి వీలుగా రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ విధులను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించినట్లు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నిన్న విలేఖరులకు తెలియజేశారు.

అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిపేటప్పుడు వివరాల పరిశీలన, డిజైన్‌లు, పరిశోధనలకు అధిక ప్రాధాన్యత వుంటుంది. వీటి ప్రాంతాల కార్యక్రమాలలో వీటి అవసరం వుంటుంది. ఈ కారణంగా పి. డబ్ల్యు. డి. కి కేంద్ర డిజైన్‌ల సంస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

అన్ని డాప్‌లు, భారీ ప్రాజెక్టులు, ముఖ్య కాలువలు, అన్ని మధ్యతరహా నీటి పారుదల పథకాల పనిని యీ కేంద్ర డిజైన్‌ల సంస్థ చూస్తుంది. నాగార్జునసాగర్, పోచంపాడు మొదలైన ముఖ్యమైన ప్రాజెక్టులకు స్వంత డిజైన్‌ల సంస్థలుకలవు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కాలువల పనులకు డిజైన్‌ల సంస్థనే చూసుకొంటాయి అని ఆయన అన్నారు.

కేంద్ర డిజైన్‌ల సంస్థ మధ్య తరహా నీటి పారుదల చీఫ్ ఇంజనీరు ఆధ్వర్యంలో పని చేస్తుంది. లయనకు మధ్యతరహా నీటి పారుదల, డిజైన్‌ల చీఫ్ ఇంజనీరు అనే హోదా వుంటుంది అని శ్రీ సరీన్ వివరించారు.

జిల్లా మున్సిఫ్‌ల నియామకాలు

జిల్లా మున్సిఫ్‌ల పుద్యోగాలకు సరాసరి ఎన్నిక ద్వారాను, కొన్ని రకాల అధికారులకు బదిలీ చేయటం ద్వారాను ప్రమోషనుల ద్వారాను నియామకాలు జరుగుతాయని శ్రీ సరీన్ తెలిపారు.

బదిలీలుచేసే అధికారుల వర్గాలకు సవివరాయంలోని సెక్షన్ అధికారులు గూడా వున్నారు అని శ్రీ సరీన్ పేర్కొన్నారు.

ఉద్యోగులకు ఇంటి అద్దె భత్యం

ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దెభత్యం పెంచాలని ప్రభుత్వం చేసిన నిర్ణయంవలన 20 నుండి 25 లక్షల రూపాయల అదనపు భర్చు అవుతుందని గూడా గవర్నర్ సలహాదారు చెప్పారు.

చిన్న తరగతి పుద్యోగులకు ఇంటి అద్దెభత్యం నిర్ణయించేప్పుడు వారికి కొంత సహాయం చేయాలనే పుద్దేశ్యంతో ఇంటి అద్దెభత్యం లెక్కింపు విషయంలో ప్రభుత్వం కొత్త పద్ధతిని అనుసరిస్తుందని శ్రీ సరీన్ తెలిపారు. ఇకపై కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వరకంగా డియర్‌నెట్‌పేను గూడా లెక్కించి ఇంటి అద్దె భత్యం నిర్ణయిస్తారో అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు గూడా లెక్కగట్టి నిర్ణయిస్తారని ఆయన వెల్లడించారు. రెండు 500 రూపాయిల జీతంవరకు వచ్చేవారికి వర్తిస్తుంది.

ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు పరీక్ష

ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు పరీక్షలకు ప్రయివేటు అభ్యర్థులకు అనుమతి యిచ్చే పథకాన్ని పాడిగింపినట్లు 1972 ఫిబ్రవరిలో ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేసిందని శ్రీ సరీన్ చెప్పారు.

అయితే మైనింగ్ ఇంజనీరింగ్‌లో గూడా లోగడ పరీక్షలకు వెళ్లి తప్పిన విద్యార్థులు గలరని, వారికి గూడా ఇంజనీరింగ్ డిప్లొమా విద్యార్థులకు యిచ్చినట్లుగానే, పరీక్షకు వెళ్లే అవకాశాన్ని పొడిగించాలని సాంకేతిక డైరెక్టరు సిఫార్సు చేశారు. ఆ సిఫార్సును ప్రభుత్వం అంగీకరించింది. పాత నిబంధనల ప్రకారం పరీక్షకు వెళ్లి తప్పినవైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్త నిబంధనల ప్రకారం పరీక్షలకు వెళ్లవచ్చునని అని ఆయన తెలిపారు.

కేరళనుంచి ఆంధ్రకు విద్యుత్ సప్లైపై అంగీకారం కుదరని స్థితి

త్రివేంద్రం, జూన్ 3 : కేరళనుంచి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి సరఫరాను గురించి కేరళ విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుడు, చీఫ్‌ఇంజనీర్లతో ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుడు, చీఫ్ ఇంజనీరు నిన్న రెండవరోజు కూడా సంప్రదింపులు జరిపారు కాని ఒప్పందం ఏమీకుదరలేదు. ఆంధ్రప్రదేశ్ అధికారులు నిన్న మధ్యాహ్నం ఇక్కడినుంచి హైదరాబాదుకు తిరిగివెళ్లిపోయారు.

ఆంధ్రప్రదేశ్ తన విద్యుత్ కొరతను పూర్తిగా తొలగించడానికిగాను రోజుకు 8 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తిని ఆంధ్రప్రదేశ్ కోరినట్లు తెలిసింది.

ఆంధ్రప్రదేశ్‌కు కేరళనుంచి విద్యుత్ సరఫరాకు, ఆంధ్రప్రదేశ్‌నుంచి కేరళకు ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధంలేదు కాని తమ రాష్ట్రంలోని ఆహార ధాన్యాల లోటును గురించి కేరళ విద్యుచ్ఛక్తిబోర్డు ప్రతినిధులు సూచనప్రాయంగా పేర్కొన్నట్లుతెలుస్తోంది. ఉభయ రాష్ట్రాల బోర్డుల అధికారులు నివేదికను తమ తమ రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పిస్తారు.

కేరళ విద్యుచ్ఛక్తిబోర్డు ప్రతినిధి ఒకరు పత్రికల వారితో మాట్లాడుతూ, ఉభయ పార్టీలవారు సరస్పరం సహకారం చేసికొనడానికి సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు చెప్పారు.

తమిళనాడుకు అదనంగా రెండుంబర్లు యూనిట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి తమిళనాడు, కేరళప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరింది కాని తమిళనాడు ప్రభుత్వంనుంచి కొన్ని విషయాలపై వివరణను కోరినందున, కేరళనుంచి తమిళనాడుకు విద్యుత్ సరఫరా ఇంకా ప్రారంభం కాలేదు.

దోపిడికి పాల్పడిన జనంతో గ్రామీణుల సంఘర్షణ

మోతిహారీ, జూన్ 3 : ఈ నమీపంలో పిప్రాబ్లాక్‌లోని బర్హెతాబండ్‌వద్ద ఇటీవల సాయుధ జనసమూహానికి, గ్రామీణులకు మధ్య సంభవించిన సంఘర్షణలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడ్డారు.

వెయ్యిమందికి పైగా జనం ఈటెలు, లాఠీలు ధరించి, ఒక పెద్దభూస్వామింటిమీద దాడి జరిపారనీ, అక్కడ నిల్వచేయబడిన ఆహార ధాన్యాలను, ఒక తుపాకిని, మరికొన్ని ఇతర వస్తువులను దోచుకున్నారనీ పోలీసులు తెల్పారు. దోచుకున్న సరుకులను రెండు బండ్లలో వేసుకుని తిరిగి వస్తుండగా గ్రామీణులు వారిని ఆపడానికి ప్రయత్నించారు. తత్ఫలితంగా సంభవించిన సంఘర్షణలో లాఠీలు, ఈటెలు స్వేచ్ఛగా ఉపయోగించు కున్నారు.

ఈ సమాచారం అందగానే తూర్పుచంపారన్ పోలీసు సూపరింటెండెంట్ హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్ళారు.

సమైక్యతావాద కాంగ్రెస్ ఆంధ్ర శాసనసభ్యుల వాదం ఏమిటి?

— మాదాల జానకిరామ్ ప్రశ్న

విజయవాడ, జూన్ 3: ఆంధ్రసీమ వ్యవస్థాపకులు శ్రీ మాదాల జానకిరాం ఒక ప్రకటన చేస్తూ సమైక్యవాద కాంగ్రెసు ఆంధ్ర శాసన సభ్యుల వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

ఆయన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

వేర్పాటు కోరే ఆంధ్ర కాంగ్రెస్ శాసన సభ్యుల నాయకుడుగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు గుర్తించబడ్డారు. తెలంగాణా ప్రాంతంలో వేర్పాటు కోరే శాసన సభ్యుల నాయకుడుగా డా: చెన్నారెడ్డి గారున్నారు. ఆ ప్రాంతంలోని సమైక్యతావాద శాసన సభ్యుల నాయకుడిగా శ్రీ పి. వి. నరసింహారావు వుంటూ వచ్చారు. ఈ మధ్య శ్రీ జలగం వెంగళరావు కూడా వారి నాయకుడిగా గుర్తింపు కావడం కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. కాని ఆంధ్ర ప్రాంతంలో మాత్రం సమైక్యతను కోరే కాంగ్రెస్ శాసన సభ్యుల నాయకుడెవరో యింతవరకుగుర్తింపబడలేదు. యిది ఆంధ్ర సమైక్యతావాదులకు అవమానకరమని భావిస్తున్నాము. నాయకత్వానికి కావలసిన పటిష్టత సమైక్యత కోరే కాంగ్రెస్ శాసన సభ్యులలో లోపించిన నాడు వారు ప్రచారం చేయబూనుకున్న వాదములో పటిమ కలదా అనిపిస్తుంది. నాయకత్వం లోపించి ఐకమత్యానికి నోచుకోక చిన్నాభిన్నమై తిరుగాడుతున్న సమైక్యతావాద కాంగ్రెస్ ఆంధ్ర శాసనసభ్యులు కేవలం తెలంగాణా సమైక్యతావాద నాయకులకు తోలుగా, బాకాలుగా మాత్రమే మిగిలిపోయారు.

వేర్పాటుకోరేనాయకులు వాచాకర్మా ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారనడంలో ఎట్టి సందేహంలేదు. మార్గాలు వేరైనా ప్రత్యేకవాదులందరికీ కావలసింది సత్వర ప్రత్యేక రాష్ట్ర నిర్మాణమే. అదే వారి ధ్యేయం, అదేవారి కోరిక.

ఉద్యమం మొదలై 7 మాసములు గడిచిపోతున్నా సమైక్యత కోరే శాసన సభ్యులు వాంచిస్తున్నదేమిటో కోరుతున్నదేమిటో ఎవ్వరికి తెలియదు. తెలంగాణా ప్రాంతంలోని సమైక్యవాద శాసనసభ్యులకూ కావలసిందేమిటో ప్రకటిస్తున్నారు.

కొంత మంది మన ప్రధాని పంచమాత్ర పథకాన్ని కొన్ని మార్పులు చేసి సమైక్య రాష్ట్రాన్ని కాపాడాలని సూచిస్తున్నారు. మరి కొంత మంది ఆసలు ఏషరతులు లేకుండా కలసి జీవించాలంటున్నారు కాని ఆంధ్ర ప్రాంతంలోని సమైక్యతావాదులు మాత్రం వారికి కావలసిందేమిటో ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు.

అందుచేత సమైక్యత కోరే కాంగ్రెసు ఆంధ్ర శాసన సభ్యులు వారు కోరుతున్న దేమిటో వారు దేనినాసించి సమైక్యతావాదులా ఉంటున్నారో వారి నాయకుడెవరో బయల్పరచాలని కోరుచున్నాను."

—:o:—

చితిపై శవాన్ని వైద్య పరీక్షకై తరలింపు

అనుమానాస్పద స్థితిలో ఒక స్త్రీ దుర్మరణం

విజయవాడ, జూన్ 3: మే 31వ తేదీనాడు పడమటలో పోలీసులు ఒక స్త్రీ భౌతిక కాయాన్ని కాలుతున్న చితిపై నుంచి తెచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యపరీక్ష నిమిత్తం పంపించారని తెలిసింది. మొన్న శవ పరీక్ష జరిగింది.

ఈ భౌతికకాయం పట్టాభేపకరుణమ్మ అనే వివాహిత స్త్రీది అని, ఈమె మరణం సహజమైనదిగాక, భర్త కొట్టడంచేత గాని లేదా భర్త కొట్టిన అవమానాన్ని భరించలేక ఆమె ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చును అని గాని అనుమానింపబడుతున్నది అని కూడా తెలిసింది. 30వ తేదీనాడు మృతురాలి భర్త పాములు, ఆమెను కూలికి పొమ్మని కొట్టాడని, దరిమిలా ఆమె ఇంటికి పోయి ఉరిపోసుకున్నది అని ఒక కథనం కాగా, భర్త ఆవేశంతో కొట్టినదెబ్బల ఫలితంగా మరణించిందా? అన్న అనుమానం కూడా పేర్కొనబడుతున్నది. ఈ దుర్ఘటన కామయ్యతోపు అనే ప్రాంతంలో జరిగింది. ఇది 'పటమట' పోలీసు ఇరాకాలోనిది. శవపరీక్షలో ఏమి తేలింది? పాములను గాని మరి ఒకరిని గాని కస్టడీలోకి తీసుకున్నది లేదని పట్టణ పోలీసు ఉన్నతాధికారి ఒకరు వెంటనే చెప్పలేమన్నారు. అయితే అనుమానాస్పదమైన ఈ స్త్రీ మృతిపై దర్యాప్తు జరుగుతున్నదిఅని, పోలీసులు దహన సంస్కారాన్ని ఆపి ప్రభుత్వ ఆసుపత్రికి మిగిలినభాగాన్ని పరీక్షకై పంపించారని డి. ఎస్. పి. ధ్రువీకరించారు. పట్టణ డి. ఎస్. పి. శ్రీ ఎ. ఆర్. మురళీధర్ ఆధ్వర్యంలో దర్యాప్తు సాగుతున్నది.

—:o:—

ప్రధాని నియమిత ముఖ్యమంత్రుల పతనం

దేశ్‌ముక్ భావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : ఒరిస్సాలో శ్రీమతి నందినీశతపతికి పట్టిన దుర్గతే, యితర రాష్ట్రాలలో ప్రధానిచే నియమింపబడిన ముఖ్యమంత్రులకు పడుతుందని జనసంఘ్ నిర్వాహక కార్యదర్శి శ్రీ నానాజీదేశ్‌ముక్ నిన్న యిచ్చట అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో పాయుధ పోలీసుదళం తిరుగుబాటు చేసినప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతిత్రిపాఠీ రాజీనామా చేయకపోవటం ఆశ్చర్యకరంగా లేదని ఆయన అంటూ శ్రీమతి గాంధి నాయకత్వంలో గల కాంగ్రెసు నాయకులు బాధ్యతలను పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో తిరుగుబాటుపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించక పోతే పరిస్థితి వెయ్యిదాటిపోతుందని ఆయన హెచ్చరించారు.

సిమెంటు పరిశ్రమలకు ఎగ్జామినర్లకు ఇస్తున్న ప్రతిఫలం పెంచాలని ఉపాధ్యాయుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: ఎస్. ఎస్. సి. పరీక్షల సమాధాన పత్రాలను దిద్దడానికి తెలంగాణాలోని వివిధ ప్రాంతాలనుంచి హైదరాబాదు వచ్చిన ఉపాధ్యాయులు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఇక్కడ నయూబజార్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశమయ్యారు. సం

పరంగుడ్డులో మంచినీటి కరువు దృశ్యం. జయప్రకాశ్‌రోడ్‌లో ఒకబోర్‌బావి చేతిపంపువద్ద కానవస్తున్న ఈ దృశ్యం రోజులు 24 గంటలు పుంటుంది. కుడివైపునగల "క్యూ" సుమారు అరఫర్లాంగ్ పొడవున వుంది.

బీహార్ కాంగ్రెసులో సమైక్యతా సమస్య

కాంగ్రెసు అధ్యక్షుడు స్వయంగా పరిశీలన

పాట్నా, జూన్ 3 : కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టరు శంకర్‌దయాల్‌శర్మ బీహార్ కాంగ్రెసు వ్యవహారాలు స్వయంగా పరిశీలిస్తారు.

కొంతమంది మంత్రులకు ఉద్వాసన చెప్పడానికి ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే గత వారం ఢిల్లీలో ప్రదర్శించిన దురభిమాన ఆక్కడ సంక్షోభం ఏర్పడిన సంగతి తెలిసిందే.

పార్టీ అధ్యక్షుడు అదేకాలంలో శాసనసభ్యులలో చాలా మందిని తిరిగి కొత్త మంత్రివర్గంలోకి తీసుకున్న శ్రీ పాండే, డాక్టరు శర్మలో చర్చలు జరిపి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

రాష్ట్ర కాంగ్రెసులో సమైక్యతా సాధనకు ప్రాతిపదిక ఏర్పాటు చేయడానికి ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్ ముందుగా పాట్నా వస్తారని తెలిసింది.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకునేందుకు శ్రీ పాండే మళ్లీ వచ్చే వారం ఢిల్లీ వెడతారని తెలిసింది.

తొమ్మిదిమంది శాసన సభ్యుల హెచ్చరిక

రాష్ట్రం విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో పాండే మంత్రివర్గాన్ని పడగొట్టడానికి - అధికార దాహంతో కొంత మంది ప్రారంభించిన సొంత కాలు సేకరణ ఉద్యమానికి గురికావద్దని తొమ్మిది మంది కాంగ్రెసు శాసన సభ్యులు నిన్నరాత్రి తమ తోటి శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఉద్యమాన్ని ప్రారంభించిన వారు రాష్ట్ర ప్రజల శ్రేయస్సును వాంఛించడం లేదనీ, రాష్ట్రం ప్రయోజనాలకు విరుద్ధంగా బాగుపడేందుకు తమను అనుమతించని నాయకునిపై కక్ష్య తీర్చుకొనడమే వీరి ఉద్దేశ్యమనీ కూడా శాసన సభ్యులు తమ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు అడ్డు పడరాదు

శ్రీ పరశురామనాయుడు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : ప్రజలు ఇటీవలి సంవత్సరాలలో ఎప్పుడూ లేనంత అత్యంత క్లిష్టమైన లక్ష్యాల సంక్షోభం ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, నిష్పక్షపాత పోరాటంలో విడదాడి వారి సమస్యల పరిష్కారం కోసం చక్కదుకుపోయేలా చేయడానికి వేర్పాటు కాంగ్రెసువాదులు, శ్రీ పీలుటిసిలకు రామనాయుడు ఎం.ఎల్.సి., నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు అత్యవసరముగా కావలసింది ప్రజాయత్త ప్రభుత్వమనీ, అటువంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయులలో అవరోధాలు కల్పించే పొక్కు రెజిస్టెంట్ (శాసన కర్తలు)లకు, లేదనీ, ఒక ప్రకటన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

మీరు మిక్కిలి ప్రేమించే మీ చిన్న బిడ్డలకు వాస్తవమైన విద్య గరుపబడుచున్నది

విద్య, వాస్తవమైనదిగా వుండవలెనంటే, సంపూర్ణమైన మానవాభివృద్ధికి సూచకంగా వుండవలెను. కంఠస్థము ద్వారా తెలిసికొన్న విషయములు విద్య గాదు.

ఒయాసిస్ పరిక్రొత్త రకమైన కో—ఎడ్యుకేషనల్ టెక్నికల్ పాఠశాల. ఇందు మా బిడ్డలు ఇండియన్ స్కూలు సర్టిఫికేటు పరీక్షకు శిక్షణ యివ్వబడెదరు. మా ఉద్దేశ్యం పరిపక్వమైన విద్యమాత్రమే బోధించుట గాదు. మా బిడ్డలో అణగివున్న ప్రత్యేక వ్యక్తిత్వము పొందుటకు అవసరమైన లక్షణములను అభివృద్ధి చేయుటయే మా ధ్యేయము.

మాకు ప్రతియొక్క బిడ్డ లోపించుటకు, అనుభవించుటకు, తెలిసికొనుటకు, నర్మించుటకు, అలరని లేక ఆమె స్వంత పద్ధతితో నడుచుకొనుటకు ఉత్సాహపరుచుదగిన ఎత్తిన్.

* పెద్ద కలిగించే ఇన సమర్థమునుండి దూరంగా వుండే చక్కని జాగ సమీప ప్రాంతము.
* బోధించు వారికి, మరియు బోధింపబడు వారికి అధిక సన్నిహితత్వం కొరకు అనువైన చిన్న తరగతులు.
* స్వగృహములో గల వాతావరణంలో హైదరాబాద్‌నందు చక్కని వసతి.
* డ్రామా, డాన్సు, సంగీతము, చిత్రలేఖనము మరియు క్రీడలలో చక్కగా యేర్పాటు చేయబడిన ఆదన విద్యా వ్యాసంగములు.

ఒయాసిస్‌లో విద్య నిజంగా బర్బుతోకూడినదే. ఆలునా మూడత్వం అవ్వకుండే వాస్తవమైనదని ఒకరు చెప్పియుండలేదా? ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.

ఒయాసిస్ పాఠశాల
దర్గా హుసేనీ షవాలి, హైదరాబాద—8.

అమెరికా, సోవియట్ రష్యాల మధ్య పెద్ద వాణిజ్య ఒప్పందం

వాషింగ్టన్, జూన్ 3 : అమెరికా,రష్యాల మధ్య 800 కోట్ల డాలర్ల మేరకు వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం 20 సంవత్సరాలు అమలులో ఉంటుంది.

దీనిప్రకారం అమెరికాలోని ఆక్సిడెంటల్ పెట్రోలియం కార్పొరేషన్ అనే సంస్థ రష్యాలో ఎరువుల కర్మాగారాల నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహాయం అందజేస్తుంది. ఆ కర్మాగారాలు తయారైనతర్వాత వాటినుంచి ఏటా 20 కోట్ల డాలర్ల విలువగల రసాయనాలను అమెరికా కొనుగోలుచేస్తుంది.

ఈ ఒప్పందం గత ఏప్రిల్‌లో కుదిరింది. అమెరికా వాణిజ్యమంత్రి ఫ్రెడరిక్ డెంట్‌కు, రష్యా విదేశ వాణిజ్యశాఖ ఉపమంత్రి వ్లాడిమిర్ అల్‌ఖిమోవ్‌కు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినమీద ఈ ఒప్పందంపై నిన్న ఆమోద ముద్రపడింది.

పెద మద్దూరు తోడిపోత పథకం

గుంటూరు, జూన్ 3 : పెదమద్దూరు తోడిపోత పథకానికి గుంటూరు జిల్లాకలెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి నిన్న శంకుస్థాపన చేశారు. కృష్ణానదిలో నుంచి పంపుల ద్వారా నీటినిలోడి పెదమద్దూరు, అమరావతి, వైకుంఠపురం గ్రామాలకు చెందిన వేలు ఎకరాలకు నీటిని సరఫరా చేయడానికి ఈ పథకం ఉద్దేశించబడింది.

దీనికి 2.70 లక్షల రూపాయిల ఖర్చవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం 1.45 లక్షల రూపాయిలను మంజూరు చేసింది. మిగతా సొమ్మును రైతులు భరించవలసి ఉంటుంది.

నాగార్జునసాగర్ ఆయకట్టు చివరి ప్రాంతంలో 15 వేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలను కల్పించడానికి కృష్ణానది నుంచి పంపులద్వారా నీటినిలోడి పోసేందుకు 15 పథకాలను చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ చెప్పారు.

నాగార్జునసాగర్ కాల్వకు గండ్లుమూలంగాను, ఆక్రమసాగు మూలంగాను కాల్వ చివరి లక్ష ఎకరాలకు నీరు సరఫరా కావడం లేదని ఆయన అన్నారు.

శంకుస్థాపనోత్సవానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

కృష్ణా డెల్టా కాల్వకు నీరు

బందరు, జూన్ 3 : కృష్ణా డెల్టా కింద కాల్వలకు నీరు జూన్ 1వ తేదీకి బదులు 10వ తేదీ సాయంత్రం నుంచి వదలడం జరుగుతుందని కృష్ణాజిల్లాకలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ చెప్పారు.

దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీకి మే లో రు.4.58 కోట్లనష్టం

దుర్గాపూర్, జూన్ 3 : విద్యుత్ విని యోగంపై ఆంక్షల మూలంగా ఉత్పత్తి దెబ్బతినడంవల్ల దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి, అల్లాయ్ ఉక్కు కర్మాగారానికి మేనెలలో 4.58 కోట్ల రూపాయల నష్టం వచ్చింది.

కర్మాగారం జనరల్ మేనేజరు ఈ విషయాన్ని నిన్నఇక్కడ వెల్లడిస్తూ దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో అయిదుకోట్ల రూపాయల విలువయిన లక్ష టన్నుల ఉక్కు దూతాలు నిల్వపడివున్నాయన్నారు. విద్యుత్ కొత మూలంగా రోలింగ్ మిల్లులు మూత పడడంవల్ల ఈ ఉక్కు దూతాలను తయారు చేయడానికి వీలులేకపోయింది.

పిడుగుపాటుకు ఒక బాలిక మృతి

అమలాపురం, జూన్ 3 : ఇక్కడ నేటి ఉదయం పిడుగుపాటువల్ల ఒక ఇంట్లో ఆడుకొంటువున్న 8 ఏళ్ల బాలిక మృతి చెందింది. పిడుగుఅక్కడ ఒక కొబ్బరిచెట్టు మీద పడింది. ఇంట్లో విద్యుత్ కనెక్షనులు మీటరు కూడా దెబ్బతిన్నది.

ఇరుగుపొరుగు జనులు భయభ్రాంతులైనారు. (స్వ.వి.)

రాష్ట్రప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులు

మాజీమంత్రి శ్రీ ఎం వి. కృష్ణారావు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : ప్రత్యేకరాష్ట్ర ఆందోళన తర్వాత ఆంధ్రలో ప్రజలు తీవ్రమైన బాధలకు గురి అయ్యారని,ఆందోళనలో పాల్గొనవలసిందిగా స్వప్రయోజనపరులు చెప్పినమాటలు విని తాము తప్పు త్రోవపట్టినట్టు వారు ఇప్పుడు భావిస్తున్నారని మాజీ మంత్రి శ్రీఎం.వి. కృష్ణారావు నిన్నఇక్కడ అన్నారు.

ప్రజలు ఇప్పుడు తమ మామూలు వ్యాపకాలలో స్థిరపడేందుకు వీలుగా, లోపాలు సవరించడం ఒక్కటేమార్గమని ఆయన అన్నారు. నాయకులంతా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను అవగాహన చేసుకొని, రాష్ట్ర భవిష్యత్తుకోసం శీఘ్ర పరిష్కారానికి కృషిచేయుగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ కృష్ణారావు కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాల్లో 200 గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి 70 బహిరంగ సభల్లో ప్రసంగించారు.

దుర్భిక్షం, ఆందోళనవల్ల ఏర్పడిన కొరత తీవ్రతను గురించి ఆయన ప్రస్తావిస్తూ, కృష్ణాజిల్లా తాళలేక విజయవాడలో ఒక కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్నదన్నారు.

---:o:---

హైదరాబాద్, జూన్ 3 : ఇంతవరకు న్యూఢిల్లీలో చంద్రచౌక్ బిల్డింగ్స్‌లో వున్న ఆంధ్రప్రదేశ్ సమాచార,విహార యాత్రా కేంద్రం సమాచార శాఖ అధికారి కార్యాలయం న్యూఢిల్లీలోని ఇర్విన్ రోడ్డుతో 2/6 స్టేట్ ఎంపోరియం కాంప్లెక్స్‌కు మార్చబడింది.

శ్రీ ఎం. హిదయతుల్లా, సుప్రీంకోర్టు మాజీ—ప్రధాన న్యాయమూర్తి మే 26 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసమిస్తున్న దృశ్యం.

కడప రేడియో కేంద్రం గ్రామీణ కార్యక్రమాల ప్రసారం

కడప, జూన్ 3 : స్థానిక ఆకాశవాణి కేంద్రంనుంచి గ్రామీణ కార్యక్రమాల ప్రసారం ఆదివారం సాయంకాలం 6.30 గం.ల నుంచి 6.45 గం.ల వరకు ఇకనుంచి ప్రసారంఅవుతాయి.ఇవిరికార్డుకార్యక్రమాలుకాదు.

తొలిరోజు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు శ్రీ వి. చంద్రమౌళి ప్రారంభ ప్రసంగం, వ్యవసాయశాఖ డిప్యూటీడైరెక్టరు శ్రీ కె. వెంకటాచలం ప్రసంగం వుంటాయి.



సక్రమంగా బ్రష్‌తో పళ్లను ఇగుళ్లను రోజూ తోముకుంటే పళ్ల ఇగుళ్ల బాధలను దంతక్షయమును నిలుపును

దంతవైద్యుడు అంటున్నారు, ఇగుళ్లను గట్టిగాను ఆరోగ్యవంతంగాను వుంచుకొనుటకు ఉత్తమ విధానం వాటిని సక్రమంగా రోజూ తోముకొనుచుండుటయే మరియు దంతక్షయమును నిలుపుటకు దంతక్షయ కారక ఆహార అణువులన్నిటినీ నిర్మూలించే నిమిత్తం ప్రతి రాత్రి ఉదయమున ప్రతి భోజనానంతరం పళ్లను సక్రమంగా తోముకొను చుండవలెను.

మీ బిడ్డకు, ఒక దంతవైద్యునిచే ప్రత్యేకముగా సూత్రీకరించబడిన ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టుతో నియమానుసారం పళ్ళు తోముకోవటం మరియు ఫోర్‌హెన్స్ రబుల్-ఫ్లెక్సన్ జూనియర్ టూత్‌బ్రష్‌తో ఇగుళ్ళను తోముకోవటం నేర్పండి.

ఫోర్‌హెన్స్ దంత సంరక్షణ ఎంత లేత ప్రాయంలో నేర్పితే అంత ఉత్తమం.

ఫోర్‌హెన్స్
దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

ఉచితం! "దంతములు, ఇగుళ్ళను గురించి మీకుతెలపవలసిన విద్య" అను వివరణాత్మక మైన చిన్న రంగుల పుస్తకము ఈ కూపనుతో 25 పైసల తపాలా బిళ్ళలను (తపాలా ఖర్చులకు) మూవర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10081, బొంబాయి-18 పంపండి. Z 3

పేరు _____ వయస్సు _____
చిరునామా _____

* కావలసిన భాషను మీరిష్టం కాని క్రింద గీత గీయండి: ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉర్దూ, బెంగాలి, ఆస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం లేక కన్నడ.

(13 B-203 TC

రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో స్టాంపుల విక్రయం

— పశ్చిమ గోదావరిలో ఏర్పాటు

ఏలూరు, జూన్ 3 : రిజిస్ట్రేషను కార్యాలయాలలో కొత్త రకం స్టాంపుల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ రిజిస్ట్రేషను కార్యాలయాలలో ఈ స్టాంపులను అమ్మడం ప్రయోగాత్మకంగా రిజిస్ట్రేషను కార్యదర్శి శ్రీ ఎస్. రాఘవన్ ప్రారంభించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఈ రిజిస్ట్రేషను కార్యాలయాల పద్ధతి దృష్ట్యా కార్యాలయాలకు వెళ్లి స్టాంపులు కొనుగోలు చేయడం ఇకముందు ఈ జిల్లాలో రిజిస్ట్రేషను కార్యాలయాలోని కౌంటర్‌లలో కూడా ఇవి అమ్మబడుతాయని శ్రీ ఎస్. రాఘవన్ అన్నారు. ఈ పద్ధతిని ఈ జిల్లాలో విజయవంతమయితే మిగతా జిల్లాలలో కూడా అమలు జరపబడుతుందన్నారు.

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి. వి. ఆనంద కుమార్ అధ్యక్షత వహించారు. జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ రావుల సూర్య నారాయణమూర్తి ప్రసంగిస్తూ, ఈ పద్ధతికి ప్రజలనుండి తగిన ప్రోత్సాహం లభించగలదని ఆశిస్తున్నామన్నారు. ముందుగా జిల్లా రిజిస్ట్రారు శ్రీ కె. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. (స్వ.వి.)

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777

క్రొత్తది!

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 ఉతుకు ప్రపంచములో చమత్కారమైనది! ఇది క్రొత్త ఫార్ములా. ఏ ఉతికే బార్‌లోలేని అధిక ఉతికే శక్తి సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్‌లో వుంది. దీని ఫలితము—మీరు ఎక్కువ బట్టలను ఎక్కువ సుభ్రముగా, కఠిన జలములోనైనా ఉతుకోగలరు. సూపర్ 777లో తెల్లదనము నిచ్చే ఒక శక్తివంతమైన పదార్థము కలిసి వుంది. ఇందువలన, మీ బట్టలు ఎక్కువ తెల్లగా, అవుతాయి. అయితే వెల? సాధారణ బార్ సబ్బు వెల కంటె దీని వెల తక్కువ.

ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!

Chilpi hpma 6/73 tel

ఆర్యులు, ద్రావిడులని గురించిన చర్చలు ఎడతెగకుండా జరుగుతూనే ఉన్నాయి. పండితుల మధ్య కొన్ని సిద్ధాంతాలకి సంబంధించిన తీవ్రమయిన వాగ్వివాదాలు జరుగటంలో ఆశ్చర్యంలేదు కాని ఆర్య— ద్రవిడ ఖిదేదా' రాజకీయాలలోకి కూడా పెద్ద పెట్టునే ప్రవేశించాయి.' అని తమిళనాడుకి మాత్రం పరిమితం అయి ఉండటానికి కారణాలు కొన్ని చరిత్రలో ఇమిడి ఉన్నాయని కొందరంటారు. ఇది నిజం అయినా కాకపోయినా 'ద్రావిడ' సంస్కృతి, నాగరికత అన్నా ఎంతో పాతదన్న వాదం ఈ ప్రాంతంలో తరచు వినవడుతూనే ఉంటుంది. పాశ్చాత్యుల కన్నా ఎంతోముందే భారతదేశంలో చాలా రంగాలలో అభివృద్ధి జరిగిందని జాతీయోద్యమం నందర్భంలో కొందరు అంటూ ఉండేవారు. ('అపతలి వాళ్లకి చేటే తక్కువ వాళ్లం' అనే భావం వచ్చినప్పుడే ఇటువంటి దోరణులు బయట పడ్డాయనేమాటలకి నిజం లేకపోలేదు.) వీరి వాదాలకీ నేటి ద్రావిడాభిమానుల వాదాలకీ కొన్ని పోలికలు కనిపిస్తాయి. తమిళం, తెలుగు, కన్నడం మొదలయిన భాషలు ద్రావిడ జాతికి చెందినవన్న సిద్ధాంతాన్ని ప్రస్తుతం అత్యధిక సంఖ్యాకులు స్వీకరిస్తున్నారు. సింధునది ప్రాంతంలో మొహంజెదారో, హరప్పా త్రవ్వకాలు వెలువరించిన నాగరికత భారతదేశం చరిత్రని బాగా వెనుకకి తోసివేసింది. 'ఎంత ప్రాచీన మయిన చరిత్ర ఉంటే అంత గొప్ప' అనుకునే వారికి ఇది కావలసినంత సంతోషాన్నీ, సంతృప్తినీ కలిగిస్తూనే ఉంది.

"ది ఇండస్ వేలీ టు టిగ్రిస్ టు స్వీడో, రచన: శ్రీ ఎస్. ఆర్. రావు., జర్నల్ ఆఫ్ ది ఆంధ్రా హిస్టారికల్ రిసర్చ్ సొసయిటీ. సంపుటి 33, ఒకటవ భాగం., ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రచురణ, వెల: రు. 6—50.

ఈ నాగరికతని 'సింధులోయ నాగరికత' అనటం పరిపాటి అయిపోయింది. ఇక్కడ దొరికిన వస్తువులన్నిటిలోనూ— కనీసం లిఖిత చరిత్ర పట్ల ప్రత్యేకమయిన ఆసక్తి కలవారిలో— కొన్ని బొమ్మలతోబాటు రాతలాగ కనిపించే గుర్తులు కల ముద్రలు ఎక్కువ సంచలనాన్ని కలిగించాయి. భారతదేశంలో పూర్వ సామ్రాజ్యానికి ముందు రాత లేదనే వారి సిద్ధాంతాలు నిజం కావని నిర్ధారణ అయినదని ఎందరో సంతోషించారు. అయితే, సింధులోయ నాగరికత ఎవరి సృష్టి అన్న ప్రశ్న కొత్త చిక్కులని తెచ్చి పెట్టింది. ఎందుచేతనో కాని మొహంజెదారో, హరప్పాలలో నివసించినవారు ద్రావిడులేనన్న సిద్ధాంతానికి మంచి ప్రచారం లభించింది. ఆర్యులు క్రీస్తుపూర్వం వెయ్యి రెండు వేల సంవత్సరాల క్రితం భారత ఉపఖండంలోకి వచ్చారనీ, వారు యుద్ధంచేసి వోడించిన వారు సింధునది ప్రాంతంలో వున్న నగరాలలో ఉంటూ ఉండిన ద్రావిడులేననీ ఎందరో చరిత్రకారులు అన్నారు. ఒకప్పుడు భారత ఉపఖండం అంతా వ్యాపించి ఉన్న ద్రావిడ భాషలు ఆర్యుల తాకిడికి తట్టుకోలేక చాలావరకు నశించి దక్షిణ భాగంలో మాత్రం అధికంగా మిగిలాయని వీరు అన్నారు. బెలూచిస్తాన్‌లో 'బ్రాహుయీ' అనే ద్రావిడ భాషఉండడం వీరి వాదాన్ని బలపరిచిందనుకునేవారు.

పాతవాదమే

ఇటువంటి సిద్ధాంతాలని పూర్తిగా స్వీకరించని వారు లేకపోలేదు. ఆధునిక చారిత్రిక పద్ధతుల ప్రకారం చూస్తే అంత ప్రాచీన చరిత్రలేని ద్రావిడభాష అని సింధు నాగరికతతో ముడిపెట్టటం కొందరికి సబబుగా తోచిఉండక పోవచ్చు. కొందరి సంస్కృత భాషాభిమానం కూడా వారిని 'ద్రావిడ సిద్ధాంత'నికి విముఖులు చేసి ఉండవచ్చు. మొత్తానికి సింధు నాగరికత ఆర్యుల సృష్టి మాత్రమే అనే వాదం మొదటి నుంచీ వినవడుతూనే ఉంది. బయట నుంచి వచ్చిన ఆర్యులు సింధు నాగరికతకి చెందిన అంతాంచి తమ సంస్కృతిలోకి తీసివేసుకున్నారని చెప్పే సిద్ధాంతాలని కొందరు ప్రతిఘటిస్తూనే ఉన్నారు. పశ్చిమ ఆసియాలో ఉద్భవించిన భావ రెన్నో సింధు నాగరికత అవశేషాలలోనూ, వేదాలలోనూ కూడా కనిపించటాన్ని కొందరు చరిత్రకారులు గమనిస్తూనే వున్నారు. 'సింధు ప్రజలు ఆర్యులు కావటానికి వీలులేదన్నవారు ఏ రెండవ ప్రశ్నకి సమాధానం సింధు ముద్రల మీది గుర్తులని చదవ గలిగినప్పుడే తెలుస్తుందని అనుకున్నవారు కొందరు. ఇనికి పూనుకున్నవారు ఐ. వాజెత్, ప్రొఫెసర్ ప్రణవాచి, శంకరాల నంది, సింధు ప్రజలు ఆర్యభాషని మాట్లాడేవారనే నమ్మకంతో ముద్రల మీది గుర్తులని చదవటానికి ప్రయత్నించిన వారిలో ప్రముఖులు. హెరాస్, వర్వేలా, మహాదెవన్, క్నోరోజోవ్ తి ముద్రలు మీద ఉండే గుర్తులు ద్రావిడ జాతికి చెందిన భాషలే అని నిర్ణయించుకుని చదవటానికి ప్రయత్నించిన వారిలో ప్రముఖులు. వీరెవ్వరి ప్రయత్నాలూ ఇంత వరకూ విజ్ఞాన దశోదాన్ని పొందలేక పోలాయి. ఒక సుప్రసిద్ధ బ్రిటిషు పరిశోధకుడు అన్నట్లు తి ముద్రలు ఉండేవార

రు 6½ లక్షలతో ఆముదాలవలసలో పశువుల దాణా మిశ్రమ కర్మాగారం

—శ్రీ సరీన్ శంకుస్థాపన

శ్రీకాకుళం, జూన్ 3: రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్, నిన్న ఆముదాలవలసలోని పారిశ్రామిక వాటికలో రు. 6.52 లక్షల ఖర్చుతో కూడిన పశువుల దాణా మిశ్రమ కర్మాగారానికి శంకుస్థాపన గావించారు. సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ కె. ఎస్. శర్మ ఈ పథకం వ్యయాన్ని 1/3 వంతు, రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందనీ, 2/3 వంతును సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీభరించుతుందనీ, ఈ కర్మాగారం రోజుకు 20 టన్నుల పశువుల దాణాను ఉత్పత్తి చేస్తుందనీ తెలియచేశారు.

శ్రీ సరీన్‌కు ఆముదాలవలస సమితి అధ్యక్షుడు శ్రీ బి. వి. నరసింగరావు స్వాగతం చెప్పారు.

ఇక్కడికి 35 మైళ్ళలోని సీతంపేట గిరిజన బ్లాకులో, ఒక హైస్కూలు భవనానికి (గిరిజన బాలుర కొరకు) శ్రీ సరీన్ నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు.

అంతకుముందు ఘాట్‌రోడ్ పనులను, కొన్ని గృహవసతికాలనీలను వెళ్ళి చూశారు. కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడువెంట రాగా, గిరిజన సహకార సంస్థను, గృహ అవసర వస్తువుల డిపోను సందర్శించారు. డిపోపనిచేస్తున్న తీరును గిరిజన సహకార సంస్థ మేనేజింగ్‌డైరెక్టర్ శ్రీ పి. వి.రావు వివరించారు.

శ్రీ సరీన్ గిరిజన మహిళల బాహ్మ పారిశ్రామిక సహకార సంఘానికి ప్రారంభోత్సవం జరిపారు.

బలహీనవర్గాలను ముందుకు తీసుకు వెళ్ళటానికి, ప్రధాన మంత్రి చాలాతీవ్రమైన ఆకాంక్షతో, ఆత్రంతో వున్నారని, బలహీనవర్గాల స్థితి మెరుగు చేయనిదే దేశంలో మనం ప్రగతిని సాధించలేమనీ, గిరిజన అభివృద్ధి ఏజన్సీ తొలి వార్షికోత్సవం సందర్భంగా నిన్న ఇక్కడ ఒక బ్రాంచ్‌ను (చిన్న పత్రం) విడుదల చేస్తూ పేర్కొన్నారు.

కలెక్టరు శ్రీ పురుషోత్తమనాయుడు అధ్యక్షత వహించారు. గిరిజన అభివృద్ధిఏజన్సీ యీ సంవత్సరం మంచి అభ్యుదయాన్ని సాధించిందని సంస్థ వైస్‌చైర్మన్ కూడాఅయిన కలెక్టరుమాట్లాడుతూపేర్కొన్నారు. సీతంపేట నుంచి దోనుబాయ్‌కి, మొండెంకల్లుకు రెండు రోడ్లు రు. 50 లక్షల వ్యయంతో వేయబడినై అని చెప్పారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారాను రిజర్వాయర్‌ల ద్వారాను భూమిని అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.దేశంలో ప్రారంభించబడ్డ గిరిజన అభివృద్ధి ఏజన్సీలు ఆరింటిలోను ఇది ఒకటి.

ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ సి. ఎస్. రావు వందన సమర్పణ చేశారు.

శ్రీకాకుళంలో భారతీయ ఆదిమకన్యా ఆశ్రమం భవనానికి కూడా శ్రీ సరీన్ ప్రారంభోత్సవం చేశారు.

జిల్లామహిళా సంక్షేమ అధికారిణి కుమారి సి. నళినీదేవి శ్రీసరీన్‌కు ఆశ్రమం అంతా చూపించగా ఆశ్రమంలో వుండేవారికి కల్పించబడిన సౌకర్యాలగురించి శ్రీ సరీన్ ప్రశంస వ్యక్తంచేశారు. (స్వ. వి.)

—:o:—

దేశ ప్రగతికి విద్యుత్ ఆవశ్యకత

ప్రజలు గుర్తించాలని కేంద్ర ఉపమంత్రి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: ప్రభుత్వంఆరు భారీ విద్యుదుత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయదలచిందని కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటి పారుదలశాఖ ఉపమంత్రి శ్రీ బాలగోవిందవర్మ మే 30వ తేదీన చంద్రగిరిలో విద్యుచ్ఛక్తిశాఖ అధికారుల, అనధికారుల సమావేశంలో తెల్పారు.

ఇప్పుడు తలపెట్టిన పథకాల తాలూకు వివిధ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘం దేశమంతటా పర్యటిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

యావద్దేశాన్ని ఒకే విధంగా అభివృద్ధి పరచడం ప్రభుత్వ విధానమనీ, విద్యుచ్ఛక్తి ఉపయోగాన్ని ప్రజలందరూ అవగాహన చేసుకుంటేనే ఇది సాధ్యమనీ శ్రీ వర్మ అన్నారు. పట్టణవాసులు 90 శాతం విద్యుచ్ఛక్తిని వినియోగించుకోగా, గ్రామీణులు పదిశాతం మాత్రమే వినియోగించుకుంటున్నారనిఆయన తెల్పారు.

శ్రీ వర్మ వెంట పరిశీలక సంఘ సభ్యులు, విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఎస్.మోహనరావు, తదితర అధికారులు ఉన్నారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. పట్టాబిరామిరెడ్డి, శ్రీ ఆర్. నాథమునిరెడ్డి పరిశీలక సంఘానికి స్వాగతం చెప్పారు.

స్థానిక సలహా సంఘాలను ఏర్పాటు చేయాలని సూచిస్తూ శ్రీ సి. కె. కేశవయ్యనాయుడు పరిశీలక సంఘానికి వినతిపత్రం సమర్పించారు.

నేలిగుంటలో ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ చంద్రగిరి తాలూకా వ్యవసాయ విద్యుత్ వాడకందారుల తరఫున శ్రీ వి. శ్రీనివాసులురెడ్డి వేరొక వినతిపత్రం సమర్పించారు. శ్రీ బాలప్ప నాయుడు, శ్రీ కేశవులునాయుడు కూడా చర్చలో పాల్గొన్నారు.

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ మే 30న విశాఖపట్టణంలో ఆర్థికంగా బలహీనమైన వర్గాలకోసం నిర్మించే వెనుకాలాగర్‌కు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

విశాఖజిల్లా పాయకరావుపేట సహకార గృహాలకాలనీకి గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ 29వ తేదీన ప్రారంభోత్సవంచేసిన దృశ్యం

విశాఖజిల్లా పాయకరావుపేటలో సైకిల్‌రిక్షా లాగుడు పనివారి సహకార సంఘానికి శ్రీ హెచ్. సి. సరీన్ ప్రారంభోత్సవం చేశారు.

ఆర్ అండ్ బి వర్క్‌షాప్ యూనియన్ పదవులకు అధ్యక్ష కార్యదర్శుల రాజీనామా

విజయవాడ, జూన్ 3: ఆంధ్రప్రదేశ్ రోడ్లు మరియు భవనాలశాఖ ట్రాన్స్‌పోర్టు మిషనరీ వర్క్‌షాపు డివిజన్ బ్రాంచి ఉద్యోగుల సంఘం అధ్యక్ష పదవికి శ్రీ వి. వి. సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గోపాలకృష్ణమూర్తి తమ తమ పదవులకు రాజీనామా చేసినట్లు సైక్లోస్టైలు రూపంలో ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రదేశ్ యూనియన్‌కు వారి వుద్దేశంలో యూనియన్ పదవులకు బయటివారు కాక, ఉద్యోగులే వుండి వారి హక్కులకై పోరాడాలన్న అభిప్రాయం వున్నందు తాము యీ చర్య తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు.

ఆకివీడులో శ్రీ శంభుప్రసాద్ ప్రథమ వర్ధంతిసభ

ఆకివీడు, జూన్ 3: "ఆంధ్ర పత్రిక" సంపాదకులు కీ.శే. శ్రీశివలెంకశంభుప్రసాద్‌గారి ప్రథమ వర్ధంతి సందర్భముగా ఆకివీడు జ్యోతి బుక్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు న్యాయవాది శ్రీ గూడూరి రంగారావు అధ్యక్షత వహించారు. భీమవరం ఫిలిమ్‌ఫాన్సు గౌరవ కార్యదర్శి శ్రీ భట్టిప్రోలు మధుసూదనరావు, ప్రముఖ నవలా రచయిత శ్రీ కొప్పర్తి రామారావు, స్థానిక కళాకారులు శ్రీ జి. ఎల్. నరసింహారావు, జర్నలిస్టులు శ్రీ బొల్లా వెంకటేశ్వరరావు, మహ్మద్‌రఫీలు శ్రీ శంభుప్రసాద్ గుణగణాలు గురించి'ఆంధ్ర పత్రిక'కు సంపాదకులు గా వారు నిర్వహించిన తీరు ప్రతి ఆంధ్రుడు ఎప్పుడూ మరువలేరని ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి ఆత్మశాంతి కొరకు జోహార్లర్పిస్తూ ఉపన్యసించారు. సభాధ్యక్షులు శ్రీరంగారావు మాట్లాడుతూ విశ్వదాత నిర్మించిన సంస్థను, దిన దినాభివృద్ధి చేసేందుకు అగ్రశ్రేణి పత్రికలు ముఖ్యముగా విమర్శకులకు తావు లేకుండా నడిపిన ఘనత శ్రీ ప్రసాద్ గారికి దక్కిన దన్నారు. వారి కుమారులు శ్రీ రాధాకృష్ణ శ్రీనాగేశ్వరరావులు తండ్రికి తీసిపోని విధంగా పత్రికను తీర్చిదిద్దుచున్నారని, ఈ సందర్భంగా వారికి అభినందనలు సభాముఖం తెలియజేశారు. శ్రీ కిమిడి రామకృష్ణరావు ఈ సభను జయప్రదం చేసిన వక్తలకు ముఖ్యముగా శ్రీ రంగారావుకు అభినందనలు తెలియజేశారు.

—:o:—

శ్రీ రాంజయరామయ్య మృతి

పెద్దాపురం, జూన్ 3: తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం పట్టణ వర్తక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీరాంజయరామయ్య కాకినాడ జనరల్ ఆసుపత్రిలో మరణించారు.

ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీ జయరామయ్య మృతికి సంతాప సూచకంగా పట్టణంలోని కిరాణాబజ్జల దుకాణాలు మూసివేశారు.



నర్సీపట్నం మంచినీటి పథకానికి శ్రీ హెచ్. సి. సరీన్ మే 29న ప్రారంభోత్సవం చేశారు.

మర్రిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం: శ్రీ సరీన్ ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

శ్రీకాకుళం, జూన్ 3: 32 ఎకరాల ఆయకట్టుగల మర్రిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్, పంప్‌సెట్‌లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభోత్సవం జరిపారు.

రు. 32,600 ఖర్చుతో కూడినట్టి యీ పథకమును స్టేట్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియా వ్యవసాయ అభివృద్ధి పథకము క్రింద స్వీకరించింది. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము వ్యయంలో 50 శాతం, గిరిజన ఏజన్సీ భరించుతున్నది.

గిరిజన అభివృద్ధి ఏజన్సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జోగయ్య గవర్నరు సలహాదారుకు స్వాగతం పలికారు. పథకమును గురించి ప్రాజెక్టు ఆఫీసర్, శ్రీ పి. ఎస్. రావు, గవర్నరు సలహాదారుకి వివరించారు. భద్రగిరిప్లాక్‌కు వెడుతూ దారిలో 10 మంది గిరిజనులకు శ్రీ సరీన్ భూమిని కృషియోగ్యం చేసేందుకు ఉద్దేశించిన బుల్డోజర్‌తో కూడా లాగు, శ్రీ సరీన్ తనిఖీ చేశారు.

భద్రగిరి గిరిజన బ్లాకులోని టిర్కాబాయ్‌గిరిజన కాలనీలోని 3 ఇళ్లలో లభించిందని, అయితే ఉద్యోగుల విషయంలో స్థానికులకు విధిగా అవకాశం కలుగ జేయాలని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు. వ్యక్తులనుండి అక్రమించిన భూములకు సరియైన ప్రస్తుత మార్కెట్టు రేటుప్రకారం యివ్వాలని పేర్కొన్నారు.

శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు ప్రసంగిస్తూ ప్రస్తుతం గల ధరలు ఆహారధాన్యాల కొరత వలన ప్రజలు చెందుచున్న ఆందోళన

లను (రిక్లమేషన్‌లోన్స్) పంపిణీ చేశారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాకుళం, తోటపల్లి కాలువ పథకం, గవర్నరు సలహాదారుని కలుసుకొని గిరిజనుల సేద్యపుబీటి అమరాలను పనికి వచ్చే, బట్టిగెడ్డ రిజర్వాయర్ట్ మెయిన్ కెనాల్ స్కీములను గురించి వివరించారు. ఈ స్కీములు మొత్తం రు. 237 లక్షలు ఖర్చుకాగలదని అంచనా. రోజా, పోయి మంది కార్మికులను, వాళ్ళలో చాలామంది గిరిజనులను నియమించడం జరుగుతున్నది.

91 ఎకరాల ఆయకట్టు వుంటుందని భావించబడినదుర్బిలిగెడ్డ రిజర్వాయర్‌స్కీములు కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు తమతో కూడా లాగు, శ్రీ సరీన్ తనిఖీ చేశారు.

విశాఖజిల్లా పాయకరావుపేటలో సైకిల్‌రిక్షా లాగుడు పనివారి సహకార సంఘానికి శ్రీ హెచ్. సి. సరీన్ ప్రారంభోత్సవం చేశారు.

విజయనగరం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు

—మాజీ మంత్రి శ్రీ భాట్టం ఉద్ఘాటన

విజయనగరం, జూన్ 3: విజయనగరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా త్వరలో ఏర్పడడం తథ్యమని మాజీ విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇక్కడకోఆపరేటివుబ్యాంకులో తాలూకా కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలోపేర్కొన్నారు. సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఆర్. యస్. అప్పలనాయుడు అధ్యక్షత వహించారు.

చరిత్రలో కనీవినీ ఎరుగని కరువును ఎదుర్కొంటున్న విశాఖ పట్నం, శ్రీకాకుళం జిల్లాలను వెంటనే అనావృష్టి ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. బియ్యం సక్రమంగా పంపిణీ జరగాలంటే రేషనింగు విధానం అమలు జరుపాలన్నారు. వ్యవసాయదారులకు సకాలంలో ఎరువులు అందజేసే కార్యక్రమం చేపట్టాలని కోరారు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం గురించి ప్రస్తావిస్తూ, దీనికి సంబంధించిన పని మరుకునా సాగగలదని తరతరాలుగా గట్టి హామీ లభించిందని, అయితే ఉద్యోగుల విషయంలో స్థానికులకు విధిగా అవకాశం కలుగ జేయాలని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు. వ్యక్తులనుండి అక్రమించిన భూములకు సరియైన ప్రస్తుత మార్కెట్టు రేటుప్రకారం యివ్వాలని పేర్కొన్నారు.

శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు ప్రసంగిస్తూ ప్రస్తుతం గల ధరలు ఆహారధాన్యాల కొరత వలన ప్రజలు చెందుచున్న ఆందోళన ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడమే యీ సమావేశం ముఖ్యోద్దేశం అని చెప్పారు. ప్రజలందరూ కలసి ప్రభుత్వంపై తగిన ఒత్తిడి తీసికొని రాకపోవడం చేతనే యీ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించలేదన్నారు.

భారత దేశంలో జీవితం దుర్భరమయిపోవడంలో అనేక మంది భారతీయులు, బర్మా, మలేసియా, దక్షిణాఫ్రికాకు వలస వెళ్లిపోవలసి వచ్చినట్లు తాను యీ మధ్య తన విదేశ పర్యటనలో తెలుసుకున్నానన్నారు. అండమాన్లకు వలస పోయిన 17,000 మందిలో 12,000 మంది విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వారన్నారు.

ప్రభుత్వం యివ్వవలసిన గ్రాంట్లు విడుదల చేయక పోవడం ఆనకమయిన అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడి పోయాయని, ప్రజలందరూ విభేదాలు లేకుండా కలసి గట్టిగా పని చేయాలన్నారు.

శాసనసభ్యులు శ్రీ ఎస్. వి. గంగరాజు, శ్రీమతి బోడ్డు కళావతి, చెందుర్తి పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అప్పల నరసింహరాజు, చిట్టినలస జి.ఎస్. టి. యు. సి.కార్యదర్శి శ్రీ కె. అన్నాజీరావులు ప్రసంగించారు.

అంతకు ముందు పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ ఎస్. కె. జగన్నాథరావు స్వాగతం చెప్పారు. (స్వ.వి)

రేపల్లెలో ఒక ఇల్లు దగ్ధం

రేపల్లె, జూన్ 3: రేపల్లె 10వ వార్డులో నేలలు 3.30 లకు అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక పూరిల్లు పూర్తిగా దగ్ధమై పోయింది. ఇంటిలోని వారెవరూ ఆ సమయమున యింటిలో లేనందున కట్టు బట్టలు తప్ప సామానులు దక్కలేదు. (స్వ.వి)

గిరిజనులకు గృహ వసతి వ్యవసాయ భూములు

ప్రధాని వాంఛితంగా శ్రీ సరీన్ వివరణ

శ్రీకాకుళం, జూన్ 3: అభివృద్ధి చెందుతున్న దేశంలో అభ్యుదయ పథితాలలో గిరిజనులు తమ వంతు అనుభవించడానికి హక్కు గలదని వారు హింసాకాండను విడనాడి పర్వత ప్రాంతాలనుండి రావాలని గవర్నరు సలహాదారుడు శ్రీ హెచ్. సి. సరీన్ అన్నారు. సీతన్నపేట బ్లాకులో చొప్పగొత్తిలి సభలో ప్రసంగిస్తూ హింసాకాండవల్ల ఎవరికి ప్రయోజనం లేదన్నారు.

ఇల్లు, భూమి, వ్యవసాయ సౌకర్యం ప్రతి గిరిజనునికి ఉండాలని ప్రధాని ఆకాంక్షిస్తున్నారని శ్రీ సరీన్ చెప్పారు.

ప్రభుత్వంవారు సమకూరుస్తున్న అవకాశాల వినియోగించుకోవలసిందిగా గిరిజనులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పోడు పద్ధతి వ్యవసాయం కంటే మూగాణి సాగు మంచిదని నిరూపితమైందన్నారు. దుర్వినియోగాలను గిరిజనులు విడనాడి తే వారిని సానుభూతితో అవగాహన చేసుకోవడం జరుగుతుందని భూమి యిల్లు లుతర సౌకర్యాలు సమకూరుస్తారని అన్నారు. దుర్వినియోగాలకు అలవడిన వారు దానిని విడనాడి లొంగిపోతే వారి కుటుంబాల సంక్షేమాన్ని చూస్తామని, ఆయన అన్నారు. ఆమాయక ప్రజల కాపాడాలన్నారు.

గిరిజనాభివృద్ధి సంస్థ వారు 110 ఎకరాల భూమిని కృషి యోగ్యంగావించారు. పర్వతాల పైన ఉండే సవరుల కోసం ప్రభుత్వపథకంలో ఇళ్లు కడుతున్నారు. 50 మంది గిరిజనులకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున భూమిని శ్రీ సరీన్ పంచిపెట్టారు. 20 జతల దుక్కి టెద్దులను కూడా అందచేశారు. గిరిజనాభివృద్ధి సంస్థ వారు విత్తనాలను, ఎరువులను యిచ్చారు.

వ్యవసాయ పరిశ్రమల సంస్థ జిల్లా మేనేజరు శ్రీ పి. సర్వేశ్వరరావు గవర్నరు సలహాదారుకు స్వాగతం చెప్పారు. సాగుకులాయికీగా తయారు చేస్తున్న భూమిని కూడా చూపించారు. లంకబోడు వద్ద అనకట్టను నిర్మిస్తున్నారు.

గవర్నరు సలహాదారుని వెంట గిరిజనాభివృద్ధి సంస్థప్రాజెక్టు అధికారి శ్రీ పి. ఎస్. రావు, గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. వి. రావు లు ఉన్నారు.

గిరిజనుల సంక్షేమం కోసం గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేబూనిన పథకాలన ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు వివరించారు. ప్రాజెక్టు అధికారి శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

దొరి కాంతమ్మ వగైరాల ఇరిగేసను బావులను ఆయన సందర్శించారు. కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు ప్రాజెక్టు అధికారి శ్రీ పి. ఎస్. రావులు ఆయన వెంట వున్నారు. ఈ పథకం కిందను నూరు బావులు ఉన్నాయి. వీటికింద ముక్కారు పంటలు పండించవచ్చు.

నిత్యజీవితావసరాలు తీర్చడానికి తమ గ్రామాలలో డిపోలు నెలకొల్పవలసిందిగా గిరిజనులు విజ్ఞప్తి చేశారు.

తేమరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్

ఒక పంపుసెట్ స్విచ్ వేయడం ద్వారా 32 ఎకరాల ఆయకట్టు గల తేమరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శ్రీ సరీన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకంకు రు. 32600 లు వ్యయం అయింది. వ్యవసాయాభివృద్ధి పథకం కింద స్టేట్ బ్యాంకు వారు దీనిని చేబూనారు. ఈ పథకంలో సగం ఖర్చును గిరిజనాభివృద్ధి సంస్థ భరిస్తుంది. గిరిజనాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్‌ఇంజనీరు శ్రీ జోగయ్య గవర్నరు సలహాదారు శ్రీ సరీన్‌కు స్వాగతం చెప్పారు. ప్రాజెక్టు అధికారి శ్రీ పి. ఎస్. రావు పథకంను వివరించారు.

మరిపల్లిలో పది మంది గిరిజనులకు భూముల పట్టాలను శ్రీ సరీన్‌పంచిపెట్టారు.

వోవర్తిగెడ్డ రిజర్వాయర్ ఎడమ కాలువ అవసరాన్ని ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ వై. శ్రీరామమూర్తి వివరించారు. ఈ పథకంకు రు. 37 లక్షలు అవుతుంది. రోజువారీ మంది కూలీలు పని చేస్తున్నారు.వారిలో గిరిజనులు ఎక్కువ. బురిపాలిగెడ్డ రిజర్వాయరును శ్రీ సరీన్ తనిఖి చేశారు. దీనికింద 91 ఎకరాల ఆయకట్టు ఉంటుంది.

తిక్కాబాయ్ హరిజన కాలనీలోని 31 గృహాలను శ్రీ సరీన్ సందర్శించారు. అక్కడి వారి యోగక్షేమాలను విచారించారు.

ప్రయాణంచేస్తున్న లారీ నుంచి దుమికి ఒక యువకుని మృతి

కర్నూలు, జూన్ 3: ఖాజా హుస్సేన్ అనే అతని కుమారుడు మహబూబ్ బాషా (వయస్సు 21సంవత్సరాలు)మొన్నసాయంత్రం ప్రయాణం చేస్తున్న ఒక లారీనుంచి దుమికి అస్పటికప్పుడే మరణించాడు. ఈ సంఘటన పీపుల్స్ పార్కు సమీపాన సంభవించింది. మృతదేహాన్ని వైద్యపరీక్షకు పంపారు. (స్వ.వి.)

పోలీసు కాల్పుల్లో మృతుల కుటుంబాలకు పునరావాసం

మహిళా మహానభ ప్రతినితివర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 3: శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం నాయకత్వాన విజయవాడ ఆంధ్ర మహిళా మహాసభ ప్రతినిధి వర్గం గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్‌ను కలుసుకుని, ప్రత్యేక రాష్ట్రోద్యమం నందర్భంగా పోలీసు కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు పునరావాసానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రం సమర్పించారు.

పోలీసు కాల్పులలో 300 మంది కన్నా మరణించారని ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం ఇచ్చిన వెయ్యి రూపాయల సహాయం చాలదని, పెక్కు కుటుంబాలు దీపాలలో వుంటున్నవని ఆ వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది.

ధరల పెరుగుదల, తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర వస్తువుల సక్రమపంపిణీ జరిగేట్టు తనిఖి చేయడానికి మహిళా ప్రతినిధులను కూడా వేసి పౌర సంఘాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఈ ప్రతినిధివర్గం శ్రీ రావును కోరింది. అగ్ని ప్రమాదాల్లో ఇల్లు కోల్పోయిన వారికి వౌక ధరకు ప్రభుత్వం గృహాలు నిర్మించాలని కోరారు.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీమతులు కాశీరత్నం, కె. స్వరాజ్యలక్ష్మి, సి. విజయకుమారి, జి. ఇందిరా రామకృష్ణారావు, ఆకెళ్ల రుక్మిణీదేవి, ఆర్. జానకీదేవి, వి. యజ్ఞప్రభ, కె. సావిత్రి కె. లక్ష్మీదేవి వున్నారు.

మైకో ఫిల్టర్లు మీ ఇంజనును కాపాడి, మీ ఖర్చు తగ్గిస్తాయి



ప్యూయల్ ఆయిల్, ల్యూబ్రికేటింగ్ ఆయిల్, మరియు గాలి పడపోతకు మైకో ఫిల్టర్లనే వాడండి

MICO

LICENCE BOSCH

అనుమతిపొందిన వ్యాపారి
నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్స్
కాళేశ్వరరావ్ రోడ్, బక్కింగ్‌హాంపేట (P.O.) విజయవాడ-2.

గొప్ప శబ్దాన్ని ప్రేమించేవారికి ప్రత్యేక కానుక....

...క్రొత్త మర్ఫీ మిన్నీ (2-బ్యాండ్ల పాకెట్ ట్రాన్సిస్టర్)



రూలు 150/- ఎక్కువ క్వాలిటీ నమూ. ఆకర పనులు అతనం.

మర్ఫీ ఇంటిలో అందరి అభిమానం!

Simoes/MU/36 Tel.

కడప కాల్పుల కేసు

గురిపు పైపు గురిచూసి కాల్పులు జరుపడంజరిగింది: దీప్‌కుమార్ సాక్ష్యం

(స్వకీయ విలేకరి)

కడప, జూన్ 2: మేము ఉపయోగించిన రైఫిల్స్ చాలా శక్తివంతమైనవి. గుంపు పైపు గురిచూచి కాల్పులు జరపడం జరిగిందని డి. ఎస్. పి. డి. ఎస్. పి. శ్రీ దీప్‌కుమార్ చెప్పారు.

కడప కాల్పులపై విచారణ జరుపుతున్న పీఠాధిపత్య న్యాయ విచారణ సంఘం ముందు (మే 21 న) తమ సాక్ష్యాన్ని కొనసాగిస్తూ ఆయన యింకా యిలా చెప్పారు:

"ఆ నాడు కాల్పులు జరుగుతున్న సందర్భములో యన్. జి. వో. ల తాత్కాలిక భవనంలో సమావేశము జరుగుతూ వుండిన దని నాకు తెలియదు. నేను నిలువబడివున్న ప్రాంతమునుండి సమావేశము జరుగుతూ వుండిన స్థలాన్ని చూడలేదు. నాల్గు రౌండ్ల కాల్పుల తరువాత మేము యన్. జి. వో.ల తాత్కాలిక భవనంయొక్క తలుపుకు ఎదురుగా నాని, లేక రోడ్డుకు తూర్పుదిశగా యన్.జి. వో. ల తాత్కాలిక భవనం వైపు గాగాని కాల్పులు జరిపితే తప్ప, భవనంలో కాల్పులు జరిగే అవకాశం లేదు. 5వ రౌండు కాల్పులు జరిపిన తరువాత 6—7 రౌండ్ల కాల్పులు జరిపిన సందర్భంలో యన్. జి.వో.ల భవనంలోని తలుపుకు గుండుదెబ్బ తగిలి రంధ్రము ఏర్పడి వుండవచ్చును. మేము ఉపయోగించిన రైఫిల్స్ చాలా శక్తివంతమైన ఆయుధాలు. శ్రీ ఆస్కార్‌సింగ్, శ్రీ గంగులు, శ్రీ భూటారామ్‌లో వుండినారు. శ్రీ యన్. పి. యన్. సేగి కూడ అక్కడ వుండినారు. మేము కానీ, శ్రీ గంగులుకానీ యన్. జి. వో. ల భవనంలోకి కాల్పులు జరుపవలసినదిగా ఆదేశించలేదు. తూర్పు మండి, రోడ్డుకు ఎడమవైపుగా వస్తూ వుండిన గుంపువైపు గురి చూచి కాల్పులు జరుపబడినవి. యన్. జి. వో.ల తాత్కాలిక భవనంలోనుండి ప్రజల గుంపులు గుంపులుగా రావడం చూచినాను. ఆ గుంపులో గుమాస్తాలు మొదలగు వారంతా వుంటారని నాకు తెలియదు. ఆస్కార్‌సింగ్‌చే యివ్వబడిన నేను తీసుకున్న స్టేటుమెంటులో వాచే వంపబడిన ఆర్. 16 సందేశములో తప్ప మరియు యితర స్టేటుమెంటులోకానీ మరియే ఇతర స్టేటుమెంటులలో కానీ యన్. జి. వో.ల తాత్కాలిక భవనం నుండి ప్రజలగుంపు వస్తూవున్నప్పుడు తూర్పు దిశగా కాల్పులు జరుపబడినవని పేర్కొనలేదు. ఈ విషయాన్ని గురించి మమ్మల్ని ఎవ్వరూ ప్రశ్నించలేదు. కడప రవుండు కాల్పులు, జరుపబడినప్పుడు ఒక వ్యక్తికి గాయాలు తగులడం నేను చూచినాను. రోడ్డుకు ఎడమవైపున గాయాలు తగిలిన వ్యక్తి వుండటం నేను చూచినాను. యన్. జి. వో. ల తాత్కాలిక భవనం యొక్క ఆవరణం వెలుపల గాయాలు తగిలిన వ్యక్తిని చూచినాను. తుపాకి కాల్పులకు గురియైన వ్యక్తి పడివున్న ప్రదేశాన్ని జిల్లా రెవిన్యూ అధికారికి నేను చూపినాను. అక్కడజక్కపుడుగును కూడ డి. ఆర్. వో.కు చూపినాను. నేను ఆ ప్రదేశాన్ని డి. ఆర్. వో.కు చూపలేదని, అసత్యం చెప్పుతున్నానని చెప్పడం సరికాదు.

జాలిమసింగ్ కోసం మేము అన్వేషించలేదు

ప్రజలచే బలాత్కారంగా లాగుకొనిపోబడిన మా కానిస్టేబుల్ జాలిమ్‌సింగ్ కొరకు మేము అన్వేషించలేదు. మేమావిధంగా అన్వేషించరాదు. శ్రీ జాలిమ్‌సింగ్ అన్వేషణకు వెళ్లిన బృందము చెదిరి, మా చేతానీ కనుగొన బడలేదు కానీ, తనంతకు తానుగా ఒకటవ పోలీసు స్టేషన్‌వద్దకు వచ్చి స్వయంగా రిపోర్టు చేసినాడు. జిల్లా రెవిన్యూ అధికారి,పోలీసు సూపరింటెండెంటు ఆ సంఘటన జరిగిన ప్రాంతానికి వచ్చినపిదప, అన్వేషణ జరపగా సుమారు 20 గజాల దూరంలో జాలిమ్ సింగ్ కనుగొన బడినాడని ఎగ్జిబిట్—35లో తెలియ చేసిన విషయం వాస్తవమే.

శకటాల విషయం నాకు తెలియదు

సంఘటన జరిగిన నాడు అనేక శకటాలు వుండినవన్న విషయం నాకు తెలియదు. "జైనా తుటుమ కావలసినపుడు రిక్విజిషన్ చేసిన యెడల పంపబడుతుందని నాకు తెలియదు. సాయుధ రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీ రసూల్ ఆ నాడు ఒక శకటాన్ని నాకు పంపిన విషయం నాకు తెలియదు.

కడపలో శ్రీ ఆస్కార్‌సింగ్ నాకు డిటాచ్‌మెంటు కమాండింగ్ ఆఫీసరు యన్. జి. వో.ల పాత భవనం వద్ద తోట్టాటు గావించ బడిన "బడాఖానా" కార్యక్రమంలో పాల్గొన దానికి మా రిక్ జిల్లా పోలీసు కార్యాలయంవద్ద నుండి యన్. జి. ఓ.ల పాతభవనానికి రావడానికి ఒక పికెటింగ్ యివ్వడం జరిగింది. కానీ, ప్రత్యేకించి ఆ పికెట్ వెళ్లకోసం మా పి. ఆర్. పి. వారు "బడాఖానా"లో పాల్గొన దానికి పంపబడింది నాకు తెలియదు. ఇందుకు సంబంధించిన లాగ్‌బుక్కు నేనే వ్రాయబడలేదు. ఆ పికెట్‌కు సంబంధించిన డ్రైవర్ లాగ్ బుక్కు వ్రాస్తూ వుంటాడు. మాకు యివ్వబడిన శకటాల బిల్లు ఎవరు భరిస్తూ వుంటారో నాకు తెలియదు. మేము మైలు ఒంటికి కిరాయి చెల్లించలేదు. మేము లాగ్‌బుక్కు వ్రాసినాము. కానీ, పికెట్ వాహనానికు సంబంధించిన లాగ్ బుక్కు నేనే వ్రాయలేదు. అధికారంగా పికెట్ వాహనాకు యివ్వబడిందని, సంఘటన జరిగిన రాత్రి, ఆ వాహనమే మేము ఉపయోగించుకున్నామని, అందువలన అందుకు సంబంధించిన లాగ్‌బుక్కు మేము వ్రాయలేదని చెప్పటం సరికాదు.

శ్రీ గంగులు తమ వెంట మేము వస్తూండాలని కోరిక. మమ్ములను జిల్లాపోలీసు కార్యాలయానికి ఒకటవ పోలీసు స్టేషన్‌కు పిలుచుకొని పోయినది వాస్తవము. మా స్టేటుమెంటులోని అంశము వాస్తవము."

మీరు శ్రీ గంగులును "బడాఖానా"లో పాల్గొన వలసినదిగా ఆహ్వానించడం, మా పి.ఆర్.పి. వారు సంఘటన జరిగినప్రాంతానికి మస్టర్‌లో వచ్చినపుడు వారిని మీరు చూసి ఆశ్చర్య పడటం, మొదలగు యీ విషయాలన్నీ, మీరు అల్లిన కథను నమ్మి చెప్పుకొనుటకై చేసిన పని అని న్యాయవాది శ్రీ యన్. పి. గంగిరెడ్డి వెల్లడించిన అభిప్రాయం సరికదని, వాస్తవానికి శ్రీ గంగులును మార్చి 19 సాయంత్రం "బడాఖానాకు" ఆహ్వానించడం, ఆ నాడు "బడాఖానా" కార్యక్రమము ఏర్పాటు చేయబడిపుండటము అన్నీ వాస్తవమని శ్రీ దీప్‌కుమార్ అన్నారు.

ఢిల్లీలో గురువారం రాత్రి ప్రమాదమునకు లోనైన ఇండియన్ ఎయిర్‌లైన్సు బోయింగ్ 737 దృశ్యం.

ఇండియన్ ఎయిర్‌లైన్సు బోయింగ్ 737 విమాన ప్రమాదంలో కాలిపోయిన శవాలను గుర్తించటానికి పోలీసులు యత్నిస్తున్నారు.

కే.శే. మోహన్‌కుమారమంగళం

హైదరాబాద్‌లో రీజినల్ స్టీల్ కంట్రోలర్ ఆఫీసు సిబ్బంది శ్రద్ధాంజలి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: హైదరాబాద్‌లోని ఇనుము, ఉక్కు వ్యవహారాల ప్రాంతీయ కంట్రోలర్ ఆఫీసులోని అధికారులూ, సిబ్బంది నేటి ఉదయం, సంతాపసభ జరిపి, ఈ కింది రీతిగా సంతాప తీర్మానం ఒకటి ఆమోదించారు.

"కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ ఎన్. మోహనకుమారమంగళం మే 31న ఢిల్లీలో విమాన ప్రమాదంలో ఘోర మరణం పాలయినందుకు యీ ఆఫీసు అధికారులూ, సిబ్బంది తమతీవ్ర విచారం, దిగ్భ్రాంతి తెలుపుతున్నారు. కీర్తిశేషునికుటుంబ సభ్యులకు హృదయపూర్వకమైన సానుభూతిని ఇందుమూలంగా వ్యక్తం చేస్తున్నాము" అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

గవర్నరు సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: శ్రీ మోహన కుమారమంగళం మృతి పట్ల రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖంపూభాయ్‌దేశాయ్ తమ ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన పేదల ఉద్ధరణకై నిర్విరామంగా కృషి చేశారని జోహార్లర్పించారు.

శ్రీ కుమారమంగళం మృతివార్త తమకు దిగ్భ్రాంతి కలిగించిందని గవర్నర్ తమ సంతాప సందేశంలో అన్నారు. శ్రీ కుమారమంగళం మృతివలన దేశం ఒక ప్రతిభావంతుడైన పుత్రుని కోల్పోయిందని శ్రీమతి కుమార మంగళంకు పంపిన టెలిగ్రాంలో గవర్నర్ పేర్కొన్నారు.

ఢిల్లీలో జరిగిన విమాన ప్రమాదం పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ కూడా రాష్ట్ర గవర్నర్ వేరొక సందేశం పంపారు.

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ సంతాపం

ఢిల్లీలో విమాన ప్రమాదంలో కేంద్ర మంత్రి శ్రీ కుమారమంగళం, కమ్యూనిస్టు ఎం. పి. శ్రీ బాలదండాయుధన్, ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ సతీష్‌లాంబాలు మరణించటంపై రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు తమ్మారెడ్డిసత్యనారాయణ, రాజబహదూర్‌సాక్, విజయకుమార్, ఎం. వి. ఎస్. కపార్డ్, శ్రీనివాసరావులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

నిన్న ఉదయం నగర కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సమాఖ్యలు, ప్రగతి రచయితల సంఘం జరిపిన సంయుక్త సమావేశంలో సంతాప తీర్మానం జరిపారు.

మోహన్ కుమారమంగళం మృతికి గాఢసంతాపం

విజయవాడ, జూన్ 3: సుహృన్నుత మహాజనత అల్బాయ్ పాషాకు మహత్తర కృషి చేసిన శ్రీ మోహనకుమార మంగళం అకాలమరణానికి ప్రదేశమున్నెట్ రుకజగంఆంధ్ర విభాగం కార్యదర్శి శ్రీ టి. శివప్రసాద్ తమ గాఢసంతాపాన్ని ప్రకటించారు.

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి హెచ్చు నిధుల కేటాయింపు

—శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: రాష్ట్రంలో క్రీడా కార్యక్రమాలకు వచ్చే అయిదేళ్లలో రు. 120 లక్షలు ఖర్చు చేయబడతాయని రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్.కృష్ణ నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

వచ్చే 8, 9 మాసాంలో వివిధ పథకాలపై రు. 25 లక్షలు ఖర్చు చేయబడతాయని ఆయన తెలిపారు.

హైదరాబాదు నగరంలో అంతర్జాతీయ సమావారో ఒక సిమ్మింగ్‌పూల్ నిర్మించబడుతుందని, సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ అభివృద్ధి చేయబడతాయని, గ్రామీణ ప్రాంతాలలో క్రీడా సౌకర్యాలు కలిగించబడతాయని శ్రీ కృష్ణ చెప్పారు.

లాల్‌బహదూర్ స్టేడియం ఆటలకు మాత్రమే ఉపయోగించబడేటట్లు చూడాలని, అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి ఇవ్వరాదని క్రీడామండలి నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.

—:o:—

దేశ దుస్థితికి కేంద్ర నాయకులే బాధ్యులు

మొరార్జీ ఆరోపణ

న్యూఢిల్లీ, జూన్ 3: దేశంలో అధ్వాన్నంగా తయారైన ప్రస్తుత పరిస్థితికి కేంద్ర నాయకులే బాధ్యులని సంస్థాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ ఆరోపించారు.

యువజన సంఘాలు, అభివృద్ధి మండలి అధ్యయాన నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఈ ఆరోపణ చేశారు. "అధినాయకులే అన్ని రకాల అనీతికి పాల్పడుతున్నప్పుడు జనం నుంచి నుంచి ఎలా ఆశించగలం" అని ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వం మీద, అధికారపక్షం మీద కమ్యూనిస్టులు కలుకుబడిమారి, ఈ దేశం ప్రజాస్వామ్యం నిలుస్తుందా ? అన్న అనుమానం ప్రజలకు కలుగుతున్నదని కూడా శ్రీ దేశాయ్ అన్నారు.

—:o:—

శ్రీ పరసా, నండూరిల సంతాపం

విజయవాడ, జూన్ 3: కేంద్ర మంత్రి శ్రీ మోహనకుమార్ మంగళం, అఖిలభారత కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సతీష్‌లాంబాల మృతిపట్ల శ్రీ పర్వత సత్యనారాయణ, శ్రీ నండూరి ప్రసాదరావులు సంతాపం వ్యక్తపరచారు. వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

విమాన ప్రమాదం విషయం సమగ్ర దర్యాప్తు జరుపవలసిందిగా కోరారు.

వివాహమునకు ముందు — పెండ్లి

పురుషత్వంతక్కువ, అవసర కాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నరాల బలహీనత ఇటువంటి అన్ని గుణములు కలవారు మీ వైద్యానికి టీ విత్తాన్ని సువర్ణంతంచేసి కొనుటకు సెక్స్‌స్పెషలిస్ట్ డాక్టర్ చౌదరీలను సంప్రదించి వారి చికిత్స పొందండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ,

డిస్ట్రిక్ట్ పంచాయితీ ఆఫీసు ఎదుట, 43/114, నరసింగరావుపేట, కర్నూలు & మదీనావాచ్‌షాప్ ప్రక్కన, ట్రంక్‌రోడ్ నెల్లూరు

ఏజెంట్లు కావలెను

తమిళంలో విశేషప్రజాదరణ పొందిన తెలుగువారం మాసపత్రిక సంస్థనుండి వెలువడే మరొక విశిష్ట తెలుగు సినిమా పక్షపత్రిక

బదరంగం

ప్రారంభసంచిక అత్యంత ఆకర్షణీయంగా తయారవుతుంది

జనరంజకమైన రచనలు
పెద్దసంచలనం కలిగించేసితీత విమర్శలు

వ్యంగ్యరచనలు
తారలపరిచయం
పుకార్లు
సమీక్షకాని-విమర్శలుయిక్కన్నో

వివరములకు: బదరంగం: 36 స్ట్రీట్ లేన్-మౌంట్‌రోడ్డు-మద్రాసు600002

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

కాకినాడలో

కొత్త పోస్టలు డివిజను ప్రారంభం

కాకినాడ, జూన్ 3: కాకినాడ పోస్టల్ డివిజన్‌కు ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎన్. జి. కె. రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. సంజీవరావు స్వాగతం పలికారు. మోటార్ మెయిల్ సర్వీసును ప్రవేశ పెట్టవలసిందిగా ఆయన కోరారు. రాత్రి పూట తపాలా సర్వీసు ఉండాలని, డైరెక్టు టెలిఫోన్ వద్దతి వుండాలని కోరారు. శాసన సభ్యురాలు శ్రీమతి గాదం కమలాదేవి అధ్యక్షత వహించారు.

శ్రీ మోపిదేవి సుకుమారమంగళం మృతికి సభవారు రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తపరచారు. ప్రజల అవసరాలను తీర్చడానికి పట్టణంలో ఎక్కువ పోస్టు ఆఫీసులను నెలకొల్పాలన్నారు. రాత్రి పూట తపాలా సర్వీసును ఏర్పాటు చేస్తామని శ్రీ ఎన్. జి. కె. రెడ్డి చెప్పారు.

కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, తుని, ఎల్లవరం, ప్రత్తిపాడు తాలూకాలు కొత్త పోస్టలు డివిజనులో ఉన్నాయి.

విజయనరసింహరాజు న కు అధ్యక్షత వహించారు.

భీమవరం డివిజన్ అభివృద్ధి కి శ్రీ రా కృషిని శ్రీ విజయనరసింహరాజు ప్రశంసించారు. శ్రీ తటవర్తి నరసింహారావు, తణుకు మండలి సభ్యుడు శ్రీ నారాయణస్వామి ప్రసంగించారు. సర్కిల్ క్రీడల సంక్షేమ మండలి నిధికి సిబ్బంది రు. 1271 యివ్వారు.

—:o:—

రేపల్లెలో దొంగల బెడద

రేపల్లె, జూన్ 3: రేపల్లెలో దొంగల బెడద అధికముగ ఉన్నది. పెట్రోలింగు సరిగా కొన్ని జట్లు వచ్చినవని, ఆ జట్టులలో రాత్రిళ్లు మెడలో నగలు తెంచుకు పోయినవారని ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారు.

భీమవరంలో కొత్తగా తంతితపాలా సర్కిల్

భీమవరం, జూన్ 3: భీమవరంలో ప్రత్యేక తంతితపాలా డివిజనుకు ఆంధ్ర సర్కిల్‌పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎన్. జి. కె. రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. భీమవరం, నర్సాపురం, తణుకు తాలూకాలకు ఈ పోస్టలు డివిజను ఏర్పాటయింది.

లైనుమన్ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు గోచరించడం లేదని ఆయన అన్నారు. వారు చిత్తశుద్ధితో నిజాయితీగా పని చేయకపోతే పెలికమ్యూనికేషనులు సంతృప్తికరంగాను, విజయవంతంగాను పని చేయజాలవని పేర్కొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా తపాలా కార్యాలయాల సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ మూర్తి స్వాగతం పలికారు. శాసన సభ్యుడు శ్రీ

ఆంధ్రప్రదేశ్‌లో... జూన్ 8 విడుదల
మ్యాట్నీతో ప్రారంభం!
విజయనరేష్ కంబైన్స్
వసంత మాలిక
ప్రేమనగర్ (తమిళం) వర్ణచిత్ర కావ్యం
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
ప్రదర్శనలు శుక్రవారం మాత్రమే!

మరపురాని చిత్రం
జీవనతరంగాలు చూడండి!
మాటగానూ వయసేమీ మా నాన్న మాటు మాత్రం అడగ వద్దు! ఆయన్ను క్షమించకం... ఆయనతో కలసి వుండడం ఈజన్మలోనే కాదు! జన్మజన్మలకు జరగదు!
ఆమె మనుడుగా తన్నుం కన్నతండ్రే అయితే?
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: తాతినేని రామారావు

వెయ్ వెయ్ వెయ్ ఇంకా కాంచం వెయ్
పాయ్ పాయ్ పాయ్ సాజాకాంచం పాయ్
పైకంలో సుఖమేదో తెలియచున్నది
ఇపుడిపుడే గమ్మత్తుగ ఎక్కుతున్నది...
తల్లి కోడుకులు
నిర్మాతలు: గుమ్మడి వీరయ్య, రాజునేని కోటేశ్వరరావు

డ్రైవరుండగా యజమాని కారు ఒంటరిగా తీసుకెళ్లాడనుకో, అప్పుడు అందులో ఏదో ఇంటిగ్రేషన్ లేదన్నమాట!
జీవితం
నిర్మాతలు: సూర్యదేవరరావు, గిరిబాబు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు

హైదరాబాద్‌లో భారీ ఎత్తున జూద, వ్యభిచార గృహాలపై దాడి

50మంది స్త్రీలు సహా 123 మంది అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3: నగర పోలీసులు మొన్నరాత్రి భారీ ఎత్తున జూద గృహాలపైన, లాడ్జీలపైన దాడిజరిపి 50 మంది స్త్రీలు సహా 123 మందిని జూదం, వ్యభిచార నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణపై అరెస్టుచేశారు. రు. 4600 లకు పైగా లెఖాం స్వాధీనం చేసుకున్నారు. 1, 2 డివిజన్‌లకు చెందిన కొందరు పోలీసు అధికారుల సహాయంతో పోలీసు కమిషనర్ శ్రీ అబ్దుస్ సలామ్‌ఖాన్, డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. విజయరామారావు గస్తీ కార్లలో వెళ్లి ఈ దాడులు నిర్వహించారు.

ఈ సంవత్సరంలో పోలీసులు, హిమాయత్ నగర్‌లోని జయంతి రిక్రియేషన్ సొసైటీ, గౌలిగూడాలోని ఆంధ్రా క్లబ్ నిర్వహిస్తున్న రెండు జూద గృహాలపై దాడి జరిపారు.

ఒక్క ఆంధ్రా క్లబ్‌లోనే రు. 4230 లెఖాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 37 మందిని అరెస్టు చేశారు. వీరిలో 25 మంది క్లబ్ సభ్యులేనని పోలీసులు తెల్పారు.

హిమాయత్‌నగర్‌లోని క్లబ్‌పై పోలీసులు జరిపిన దాడిలో రు. 416 లు స్వాధీనం చేసుకుని, 25 మందిని అరెస్టు చేశారు. దర్యాప్తు నిమిత్తం రెండు క్లబ్‌లకు చెందిన పెక్కు రికార్డులను, అకౌంట్ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆదిత్ సర్కిల్, బహదూర్‌పురా మొదలైన ప్రాంతాలలోని లాడ్జీలపై పోలీసులు దాడి జరిపి, వ్యభిచార వృత్తి సాగిస్తున్నారనే అభియోగంపై 50 మంది స్త్రీలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కొంతమంది తార్పుడు గాళ్లు సహా 11 మంది పురుషులను కూడా నిర్బంధించారు. ఈ వ్యక్తులపై కేసులు పెడుతున్నారు.

—:o:—

రాజమండ్రిలో పోలీసుల అతిథి గృహం

రాజమండ్రి, జూన్ 3: ఇక్కడి సుబ్రహ్మణ్య వైద్యదాస్ వద్ద పోలీసు అధికారుల అతిథి గృహానికి పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ బి. ఎస్. కల్యాణరావు ప్రారంభోత్సవం గావించారు.

ఈ సంవత్సరం తూర్పు గోదావరి జిల్లాలో 602 గృహాలు పోలీసుల కోసం నిర్మిస్తారని, రాగల ఏడు సంవత్సరాలలో పోలీసుల గృహ వసతి కోసం పట్టణ అభివృద్ధి సంస్థనుండి కోటి రూపాయలు కోరడం జరిగిందని శ్రీ కల్యాణరావు అన్నారు.

ఇంతవరకు రాష్ట్రంలో పోలీసుల గృహాలలో 19 శాతం మాత్రం తయారయ్యాయన్నారు. వాల్టేర్ డి. ఐ. జి. శ్రీ మహేంద్ర రెడ్డి అధ్యక్షత వహించారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు స్వాగతం చెప్పారు. అక్షా 83 వేల రూపాయల వ్యయంతో ఈ అతిథి గృహం నిర్మించామన్నారు.

శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ మరి నలుగురికి శ్రీమతి సూర్యకుమారి కల్యాణరావు బహుమతులు నందచేశారు.

ఎన్. జోసెఫ్ విచారం

పీరాం, జూన్ 3: కేంద్ర ఉక్కు గనుల శాఖమంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం మృతివల్ల పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. జోసెఫ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఆయన తమ సానుభూతి తెల్పారు. (స్వ. వి.)

న్యూఢిల్లీ, జూన్ 3: ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లోని విదేశీవాటాలకు స్వస్తి చెప్పి వాటిని పూర్తిగా భారతీయం చేయడానికి ఆర్థికశాఖ తగిన యోచనలు చేస్తున్నదని వార్తాసౌకర్యాల మంత్రి శ్రీ బహుగుణ వెల్లడించారు.